స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామకృష్ణయ్యగారు

సమీక్ష

బాధ్యత : నెల్లూరు శ్రీరామమూర్తి

సంపుటి : 78 సంచిక 19 11-5-2007 శుక్రవారం 16 పేజీలు వెల ప్రతి : రూ. 5/-





ఎమ్మెల్యేలపై చర్యకు కారకుడు ముఖ్యమంత్రే!

ఒకేసారి ముగ్గురు ఎమ్మెల్యేల సస్పెన్షన్ వార్త జిల్లా రాజకీయాల మీద ఉరుములేని పిడుగు వలె పడింది. ఎమ్మెల్యే స్థాయి నాయకులను, అందులోను రాజకీయంగా, ఆర్థికంగా శక్తి సామర్థ్యాలు కల్గిన ఆదాల ప్రభాకరరెడ్డి వంటి వారిని, మీసాలలోని వెంట్రుకలు



పెరికి వినోదం చూడాలనుకోవడం రాజకీయ దుస్సాహసం క్రిందనే లెక్క. సృష్టమైన, నిర్దిష్టమైన రాజకీయ ప్రయోజనం ఆశించి తీసుకున్న నిర్ణయం ఇది. శాసనమండలి ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి సివి శేషారెడ్డి ఓటమి అన్నది కేవలం ఒక కుంటి సాకు మాత్రమే.

సస్పెండ్ చేసినా చేయక పోయినా ఆయన కాంగ్రెస్‌లో కొనసాగేది లేదు. నదుల్లోని నీరు సాగరంలో కలుస్తుందన్నది ఎంత నిజమో, కొమ్మి లక్ష్మయ్య నాయుడు వంటి వారు ఎన్ని దారులలో నడిచినా చివరకు చేరేది తెలుగుదేశం పార్టీలో మాత్రమే.

కానీ ప్రభాకరరెడ్డి, మేకపాటి శేఖరరెడ్డి విషయం వేరు. వీరి రాజకీయ మూలాలు కాంగ్రెస్ పార్టీలో చాలా లోతుకు విస్తరించి వున్నాయి. ఇద్దరూ ఒకే కుటుంబానికి చెందినవారు కావడమే కాక, ఆ ఇంట్లోనే మరొక ఎమ్పీ కూడా వున్నమాట మరువకూడదు. కానీ ఆ నేపథ్యాన్ని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఎంతమాత్రం లెక్క చేయలేదు. కేవలం సివి శేషారెడ్డి కోసమైతే ఆయన అంత సాహసం చేసి వుండేవాడు కాదనడం నిజం. మొత్తం రాష్ట్ర రాజకీయాలలోనే తన స్థానం స్థిరం చేసుకోవడానికి ఈ సస్పెన్షన్ అస్త్రాన్ని ప్రయోగించాడు వైఎస్. అందువల్లనే ఇటువంటి సందర్భాలలో పాటించవలసిన కనీసపాటి మర్యాదలు కూడా విస్మరించింది కాంగ్రెస్ పార్టీ.

రాష్ట్ర రాజకీయాలలో తన మీద అపమ్మతి రేపుతున్న కాంగ్రెస్ వాదులకు హెచ్చరిక చేయడం కోసం ఈ వ్యూహం అనుసరించాడు ముఖ్యమంత్రి.

శాసనమండలి ఎన్నికలలో ప్రభాకరరెడ్డి, శేఖరరెడ్డి పార్టీ వ్యతిరేక పోకడ అనుసరించిన మాట నూటికి నూరు పాళ్లు యథార్థం. అయితే సివి శేషారెడ్డి ఓటమికి అదొక్కటే కారణమనే నిర్ణయానికి రావడం మాత్రం పొరపాటు. కర్నుడి చావుకున్నన్ని కారణాలున్నాయి ఆ ఓటమిలో. శేషారెడ్డి ఓడితే తానోడినట్లే అని ముఖ్యమంత్రి ఒకటికి మూడు సార్లు నేరుగా చెప్పినా, జిల్లా ఎమ్మెల్యే లెవరూ లెక్క చేయలేదు. ఆ లెక్కలేనితనం ప్రదర్శించిన వారిలో ఆనం సోదరులూ వున్నారు. చివరి నిముషంలో మంత్రిత్వం హామీ వల్లనో, మరొక కారణంతోనే వారిద్దరూ శేషారెడ్డి పట్ల అంకితభావం ప్రదర్శించినా, అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయింది. పోలింగ్ రేపు అనే వరకు శేషారెడ్డికి ఓటు వేయడం తమకెంత మాత్రం ఇష్టం లేదని పదే పదే చెప్పడం వల్ల, అనుచరులలో ఒక అభిప్రాయం ఏర్పడిపోయింది. చివరాఖరులో మనసు మార్చుకున్నా, దాని ప్రభావం కొంతే అన్నది నిజం. కావలిలో కాంగ్రెస్ పార్టీ నిలువుగా చీలిపోవడం, ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అదుపుతప్పి పోవడం అందరూ ప్రత్యక్షంగా చూశారు. మరొక ప్రక్క తిరుగుబాటు అభ్యర్థి రాఘవేంద్ర వెదజల్లిన ధన ప్రభావాన్ని తేలికగా అంచనా వేయకూడదు. దాదాపుగా అన్ని నియోజక వర్గాలలో డబ్బు ప్రలోభాలు పనిచేశాయి. పైపెచ్చు జిల్లా పరిషత్, సహకార బ్యాంకు వంటి ఎన్నికలలో జరిగినంత చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నం సివి శేషారెడ్డి విషయంలో జరగలేదనడాన్నీ గుర్తుంచుకోవాలి.

పార్టీ పరిశీలకుడిగా వచ్చిన పిసిసి ప్రతినిధి పురుషోత్తమరావు ఈ అంశాలన్నిటినీ పరిశీలించిన తర్వాత నివేదిక ఇవ్వడం ధర్మం. కానీ ఆయన పరిశీలన తూతూ మంత్రంగా సాగింది. కాలక్షేపానికి నెల్లూరు వచ్చి పోయినట్లు కన్పించిందే తప్ప, కారణాలు వెతకడానికి రాలేదని అందరికీ అర్థమైంది.

ఆదాల, మేకపాటి పార్టీ వ్యతిరేకం చేశారనే నివేదిక సమర్పించే ముందు, వారిద్దరినీ ఒకేసారి పిలిచి మాట్లాడడం కనీస మర్యాద. ఆ పనే చేయలేదు పరిశీలకుడు. పోనీ వారి నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ వాదులతో అయినా మాట్లాడాడా అంటే, అదీ లేదు. వారిద్దరి మీద నివేదిక ఇవ్వాలనే నిర్ణయానికి ముందుగానే వచ్చి, ఆ తర్వాత పరిశీలన ప్రహసనం నడిపాడన్నమాట. దాన్నిబట్టే నిర్ణయం ఏ స్థాయిలో జరిగి వుంటుందో అర్థం చేసుకోవచ్చు. అమెరికా విమానం ఎక్కబోయే ముందు, కెవిపి చెవిలో సస్పెన్షన్ మంత్రం ఊది వెళ్లాడు ముఖ్యమంత్రి వైఎస్. ఆ ప్రక్క రోజు దాన్ని శ్రద్ధగా పాటించాడు పిసిసి అధ్యక్షుడు. గాంధీభవన్‌లో, సస్పెన్షన్ ఉత్తర్వు ట్రైప్ చేస్తున్నప్పుడు కంప్యూటర్ ప్రక్కనే నిలబడి, స్వయంగా తప్పులు సరి చూశాడట కెవిపి రామచంద్రరావు.

ఈ వార్త టీవిలలో వచ్చేవరకు జిల్లాలో ఎవరికీ ఊహ కూడా లేదు. అందరికీ ఆశ్చర్యమే. ఆ సమయానికి విమానంలో వుండడం వల్ల, ప్రభాకరరెడ్డికి చాలా సేపటి తర్వాత కానీ వార్త చేరలేదు. దానిపై ఎట్లా ప్రతిస్పందించాలో కూడా జిల్లా కాంగ్రెస్ వాదులకు అర్థం కాలేదు. నిన్నటి వరకు ప్రభాకరరెడ్డితో కలిసిమెలిసి తిరిగిన ఆనం సోదరులు, ఈ వార్త వెలువడగానే, ఆయనకు దూరం జరిగి పోయారు. కేంద్రమంత్రిణి పనబాక లక్ష్మి ప్రభాకర



రెడ్డి ఇంటికి వెళ్లి పలకరించి వద్దాము రమ్మని పిలిస్తే, అమ్మో నా వల్ల కాదని భయపడి పోయాడట వివేకానందరెడ్డి. అభిప్రాయం చెప్పమని అడిగిన పత్రికా విలేకరులకు కూడా పులి నోట్లో తల దూర్చే సాహసం నాకు లేదని నిక్కచ్చిగా చెప్పి తప్పించుకున్నాడు. నేదురుమల్లి జనార్దనరెడ్డి వర్గం మొత్తం పైకి గుంభనంగా కనిపించినా, లోలోపల ఈ పరిణామం పట్ల సంతోషపడింది. సివి శేషారెడ్డి అయితే, ఊరట లభించినంత సంతోషపడ్డాడు. ప్రభాకరరెడ్డికి కూడా ఈ సమస్య నుంచి బయట పడడమెట్లో అర్థం కాలేదు. ఒకటి రెండు రోజులు అయోమయం నడిచింది. ఇందులో నేదురుమల్లి జనార్దనరెడ్డి ప్రమేయం వుందన్న సందేహంతో సతమతమయ్యారాయన.

తొరవ 14వ పేజీలో



సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ నెల్లూరులో భారీ ర్యాలీ నిర్వహించిన ఆయన అభిమానులు

సివి శేషారెడ్డి ఓటమిలో వీరి హస్తం వుందన్న ఆరోపణపై పెద్దగా చర్చ అవసరం లేదు. ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు నేరుగానే తిరుగుబాటు అభ్యర్థి రాఘవేంద్రను భుజాన ఎక్కించుకుని తిరిగాడు. స్వతంత్ర ఎమ్మెల్యే కాబట్టి, అవసరం కోసం దగ్గర చేరిన వాడే తప్ప, కాంగ్రెస్‌తో అనుబంధం, ఆత్మీయత లేని వాడు కాబట్టి కొమ్మి గురించి పట్టించుకోవలసిన పని లేదు. పిసిసి



SILVER PALACE సూపర్‌సేల్
గ్రాముకు రూ.40/- నుండి రూ.70/- ల
వరకు స్పెషల్ డిస్కౌంట్
13%, 35/- 50/-
200/- per gram 60/-
250/- per gram 70/-
300/- per gram 70/-
సిల్వర్ ప్యాలెస్
గోల్డ్ & డైమండ్స్ జ్యూయలర్స్
13-1-81, ఆదాలపల్లి, నెల్లూరు-524 001.
Tel - 0861 2331537, 2331131

70 ఏళ్ల క్రితం ఈ వారం

నిరుద్యోగి గవర్నరు కారు ముందు పడుకొనుట

ఉదక మండల మందు గత వార మున గవర్నరు గారి మోటారు కారు పోవుచుండగా సాలమన్ అను ఒక నిరుద్యోగి కారు పోవు దోవకు అడ్డంగా పడుకొన్నాడు. కారు వీనిని తప్పించు కొని వెళ్లినను కారు వెంట పరుగెత్తి మరల అడ్డముగా పరుండెను. గవర్నరు అంగరక్షకుడు వానిని పోలీసు వారికి అప్పగించెను. ఇతనికి కుంభకోణంలో భార్యాపిల్లలు కలరు. తిండిలేక మల మలమాడుచున్నారట.

14-5-1937

పేజీలు: 8 వెల: 0-1-0

5 రూపాయలు చెల్లించడానికి 10 దినాలా?

11.5.37 తేదీన కోటపోలూరు రెంటుసూటు ప్రతివాది ప్లీడరైన రాఘవయ్య గారికి రూ.5/- సబ్‌కలెక్టరు గారు ఖర్చులు కట్టిస్తే, చెల్లించడానికి 10రోజులు వాయిదా అడిగాడట రాజా గారి ఏజంటు నిజమేనా?

కోర్టు వారిక్కూడా ఆశ్చర్యం కలిగి నిరాకరించాడటనే ఇంత వాయిదా? ఎముకల దట్టాలై పోయిన రైతుల కష్టాలు గూడా ఇటువంటి వేసని అను కోగూడదూ రాజాగారి వసూలు అమళ్లు శాఖ వారు?

ఊటుకూరు వార్తలు

రూ.7-8-0లకు దారి దోపిడీ జరిగినట్టు రిపోర్టు – ఈ మహద్భాగ్యానికి పోలీసు సూపరింటెండెంటు గారు కూడా రావడం "చూస్తే ఉత్తది ఊడితే హళక్కి" అన్నట్టయింది. ఇంతా పోలీసు వారు విచారిస్తే హుళక్కే అయింది. ఈలా వుంటుంది మా రెడ్డి ప్రభుత్వం. చాలిన దినాల్లో ఏం చేసినా చెల్లుతుంది.

చంపడానికి లైసెన్స్

నరేంద్ర మోడి మెహర్బానీ కోసం గుజరాత్‌లో పని చేసే ఐపిఎస్ అధికారులు కొందరు చేసిన బూటకపు ఎన్‌కౌంటర్ అకృత్యాలు వింటుంటే ఒళ్లు జలదరించి పోతున్నది. ఏడేళ్ల క్రితం గుజరాత్‌ను అగ్నిగుండంగా మార్చిన మత కల్లోలాల తర్వాత ఆ రాష్ట్రంలో రాజ్య హింసకు లైసెన్స్ వచ్చింది. మానవ హక్కుల సంఘాలు, పౌర సమాజాలు, సుప్రింకోర్టు వంటి సర్వోన్నత న్యాయ స్థానాలు ఎన్ని మొక్కం చేసుకున్నా తాను చేసిన పాపాల పట్ల అణుమాత్రం పశ్చాత్తాపం వ్యక్తం చేయని పాషాణ హృదయుడైన నరేంద్రమోడి, ఆ తర్వాత కూడా తన తీరు మార్చు కోలేదు. తనకు గిట్టని వారిని, తనకు రాజకీయంగా నష్టం కల్గిస్తారని భావించిన వారిని నిర్దాక్షిణ్యంగా మట్టువెట్టడానికి పోలీసులలోని ఒక వర్గాన్ని వాడుకున్నారాయన. వారిని ప్రభుత్వ గూండాల వలె తయారు చేశాడు. తమకు నచ్చని వారిని చంపేందుకు లైసెన్స్ లిచ్చాడు. ఆ నరహంతక ముఠాలో ఐపిఎస్ అధికారులు కూడా చేరడం ఘోరమైన విషయం.

ఈ ముఠాకు నాయకుడుగా డిజి వంజార. ఆయనకు సహచరులు – ఎంఎన్.దినేష్, రాజ్‌కుమార్ పాండియన్. వీరు ముగ్గురూ ఐపిఎస్ చదివిన వారే. నరేంద్ర మోడి హత్యకు కుట్ర పన్నారు అనే నెపం మీద ఎంతో మంది మహమ్మదీయులను ఎన్ కౌంటర్లలో మట్టుబెట్టారు వీరు ముగ్గురూ కల్సి. ఆ నరమేథంలో షారాబుద్దీన్ షేక్ కూడా బలయ్యాడు. అతడు లష్కరే ఏ తొయిబా మిలిటెంట్ అని ప్రకటించింది గుజరాత్ ప్రభుత్వం. అతడితో పాటు అతడి భార్య కౌసర్‌బీని కూడా చంపారు. ఇప్పుడామె చావే వారి అకృత్యాలను వెలుగులోకి తెస్తున్నది.

అండర్ వరల్డ్ మాఫియా శక్తులను, కరడు కట్టిన నేరస్తులను, కిరాయి హంతకులను కోర్టుల వరకు తీసుక వెళ్లకుండానే ఎన్‌కౌంటర్లలో చంపి పారేయడమనే సంస్కృతి మన దేశంలో చాలా చోట్ల, చాలా సందర్భాలలో కన్పిస్తున్నది. ఇది నాగరికం కాకపోయినా, కోర్టులలో నేరస్తులకు దొరుకుతున్న ఉపశమనం చూసిన ప్రజలు కూడా వీరికి ఈ శాస్తి సరైనదని భావించడమో చూస్తున్నాము. పై పెచ్చు అటువంటి ఎన్‌కౌంటర్లు జరిపే అధికారులను హీరోలుగా ఆరాధించే సంస్కృతి కూడా వుంది మనలో. అయితే ఒక్కొక్కసారి ఈ లైసెన్స్ కల్గిన నరమేధం శృతిమించి అమాయకులు బలి కావడమూ జరిగిపోతుంది. ఆ కోవకు చెందిన వారే షోరబుద్దీన్ షేక్, ఆయన భార్య కౌసర్ బీ. షోరబుద్దీన్ మీద నాలుగైదు నేరారోపణలున్నప్పటికీ, అతడు తీవ్ర వాది మాత్రం కాదు. కానీ ఎక్కడో జరిగిన పొరపాటు వల్ల గుజరాత్ పోలీసు అధికారులు అతడిని మిలిటెంట్‌గా భావించారు. పట్టుకొచ్చి మట్టువెట్టారు. ఆ సమయంలో అతడి వెంటవున్న కౌసర్ బీ ఆ దురాగతాన్ని బయట చెప్పుందనే భయంతో ఆమెను కూడా హత మార్చారు. సాక్ష్యం లేకుండా చేయడానికి ఆమె శవాన్ని కాల్చి, ఆ బూడిదను పొలాలలో వెదజల్లారు. ఐపిఎస్ వంటి వున్నత చదువులు చదివిన వారు ఇంత క్రూరంగా ఎట్లా ప్రవర్తించగలిగారన్నది ప్రశ్న.

షోరబుద్దీన్ సోదరుడు సుప్రింకోర్టును ఆశ్రయించి, సిబిఐ దర్యాప్తు కోరడంతో ఇవన్నీ వెలుగులోకి వచ్చాయి. నరేంద్రమోడి ప్రభుత్వం ఈ ఘోర కృత్యాన్ని దాచి పెట్టడానికి చేయని ప్రయత్నం లేదు. కానీ సుప్రీం కోర్టు గట్టిగా హూంకరించడంతో, సిబిఐ దర్యాప్తు మొదలైతే మొత్తం ఎన్‌కౌంటర్ల బూటకమంతా బయటపడి రాజకీయ వాదులు కూడా ఇరుక్కొంటారనే భయంతో, ఆ ముగ్గురు పోలీస్ అధికారులను తనకు తానుగానే అరెస్ట్ చేసి, నేరం నిజమే అని ఒప్పుకున్నది నరేంద్రమోడి ప్రభుత్వం.

కారణం ఏదైనా కానీ, అమాయక పౌరులను చంపే అలవాటు పోలీసు అధికారులలో ప్రబలి పోవడం అనాగరికమైన పరిణామం. ఈ కోవకు చెందిన అధికారుల మానసిక వైకల్యం వల్ల కౌసర్‌బీ వంటి వారు ఎందరో బలై పోతున్నారు. కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాలు, నక్సల్ ప్రభావిత రాష్ట్రాలలో ఇటువంటి అకృత్యాలు ఎన్ని వందలు జరిగి వుంటాయో లెక్కే లేదు. అధికారం తమ చేతిలో వున్నదనే అహంకారంతో విచక్షణా రహితంగా హింసకు పూనుకునే అధికారులను కట్టడి చేయడం పౌర సమాజం బాధ్యత. గుజరాత్ ఘోరాలకు కారకులైన వారిని చట్టం ప్రకారం హత్యా నేరం క్రింద విచారణ జరిపి, ఉరికంబం ఎక్కిస్తే తప్ప, ఇటువంటి అలవాటున్న వారికి వెన్నులో చలి పుట్టదు. సుప్రింకోర్టు ఆ పుణ్యం కట్టుకొంటుందని ఆశిద్దాం.

50 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు మున్సిపల్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ఎన్నిక రద్దు

బుచ్చిరెడ్డిపాళెం పంచాయతీ బోర్డును సంబంధించి మేనకూరు గోపాలకృష్ణారెడ్డి గారి ఎన్నికను రద్దు చేస్తూ కావలి జిల్లా మునసబ్ కోర్టు తీర్పు యిచ్చింది. ఆ స్థానంలో పౌర సమితి అభ్యర్థి దొడ్ల వెంకటనరసారెడ్డి గారు గెలుపొందినట్లు ప్రకటింపబడింది. తన సభ్యత్వానికి గోపాలకృష్ణారెడ్డి గారు యిదివరకే రాజీనామా యిచ్చారు.

10-5-1957

పేజీలు: 12 వెల: 13పైసలు

ఎక్కిరించినట్లు ఒక్కడుండుటకంటె
లేకపోవ చింతలేదు లేండి
పౌర సేవ జేయు మార్గాలు కలవెన్నో!
చేయమయ్య! చింత సేయకయ్య!

జిల్లా కాంగ్రెసు తీర్మానాలు

ఈ నెల 1తేది సెంట్రల్ బ్యాంకులో హనుమంతరావుగారధ్యక్ష తన నెల్లూరు జిల్లా కాంగ్రెసు జనరల్ బాడీ సమావేశం జరిగింది. బుచ్చి అగ్ని ప్రమాద బాధితులకు అందరూ సహాయం జేయాలనీ; సోమశిల ప్రాజెక్టు, కనుపూరు – కావలి కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలనీ, నాగార్జునసాగర్ కుడి కాల్వను ఖోస్లా సూచనల మేరకు ఎగువ భాగంలో త్రవ్వాలనీ; రిజర్వు ఫారెస్టుల యిబ్బందులను తొలగించాలనీ; గ్రామపంచాయతీ అడవులను తిరుగా పంచాయతీ పాలన క్రిందకు తీసుకరావాలనీ; బంజరు భూముల ఖండాలను కోఆపరేటివ్ పద్ధతిపై పేదలకివ్వాలనీ; ఉదయగిరి, కనిగిరి, పొదిలి తాలూకాలలో పొట్టేళ్ల పెంపక కేంద్రాలను, వున్ని వస్త్రాల నేత కేంద్రాలను స్థాపించాలనీ; కనిగిరిలో స్టేట్ బ్యాంకి శాఖను ప్రారంభించాలనీ; కౌలుదారీ సమస్యలను తాసిల్దారులు తక్షణం పరిష్కరించాలనీ; జిల్లా బోర్డు ఎన్నికలను వెంటనే జరిపించాలనీ కోరారు.

రామనారాయణరెడ్డి శైలి బాగుంది

రెండు దశాబ్దాల తర్వాత మంత్రిత్వాన్ని చేపట్టిన ఆనం రామనారాయణ రెడ్డి ప్రస్తుతం నడుస్తున్న తీరు బాగుంది. సమాచార శాఖ సామాన్యమైన శాఖ కాదు. ముఖ్యమంత్రికి దగ్గరగా మెలిగే అవకాశం ఈ శాఖ ద్వారా కలుగుతుంది. గతంలో కేంద్ర సమాచార మంత్రిగా బెజవాడ గోపాలరెడ్డి ఎంతగానో రాణించారు. భారతంలో అర్జునుడు శత్రుముఖ్యులు భీష్ముడు, ద్రోణులకు నమస్కరించినట్లు రామనారాయణరెడ్డి, జనార్దనరెడ్డితో పాటు బిజెపి, సిపిఎం కార్యాలయాలకు వెళ్లి వచ్చారు. కాంగ్రెస్ పార్టీలోని అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని అభివృద్ధి పథంలో పయనిస్తే రామనారాయణ రెడ్డికి ఎదురుండక పోవచ్చు.

నెల్లూరు వాస్తు రామచంద్ర

ఉద్యోగుల గూర్చి ఆలోచించండి

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో ఉద్యోగస్తుల పట్ల కఠిన నిర్ణయాలు తీసుకొన్నారు. సమస్యలను ఎక్కువకాలం పాటు పరిష్కరించక పోవడం మూలంగా తగిన మూల్యం అనుభవించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉద్యోగస్తుల పట్ల కఠిన

జనవాణి

నిర్ణయాలు తీసుకోనప్పటికీ వాళ్ల సమస్యల సాధన కోసం కృషి చేయలేదు. ఉపాధ్యాయులు, గ్రామ సేవకులు, మునిసిపల్ ఉద్యోగులు, ఆర్టీసి కార్మికులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్య మంత్రి ఉద్యోగస్తుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి.

నెల్లూరు ఎం.సునంద

అడ్డదారుల్లో ప్రజాప్రతినిధులు

సమాజంలోని ప్రతి ఒక్కరు ఉన్నతంగా ఎదగాలని కోరుకొంటారు. లేకుంటే సమాజం ముందుకెళ్లదు. అయితే ఈ ఎదుగుదల కోసం అడ్డదారులు అనుసరించడం తప్పు. ఇది సాంఘిక ద్రోహం కూడా. ఎంతో ఉన్నతమైన చదువులను, శాస్త్రాలను అభ్యసించి బాధ్యతగల పదవుల్లో వున్నవారు సైతం సాంఘిక ద్రోహాలు చేయటానికి వెనుకాడక పోవడం విచారకరం. దొంగ పాస్‌పోర్టులతో మహిళలను విదేశాలకు రవాణా చేస్తున్న ప్రజా ప్రతినిధులను చూస్తుంటే సిగ్గుతో చింతిల్లాల్సి వస్తుంది. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకుంటే దేశద్రోహాలు పెచ్చుమీరి పోతాయి.

నెల్లూరు షేక్ హసీనా

మరో యూనిట్ ట్రైన్‌ను నడపండి

నెల్లూరు – చెన్నై మధ్య తిరిగే యూనిట్ ట్రైన్ వేళలు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు అనుకూలంగా వుండడంతో ఎక్కువ మంది దీంట్లో ప్రయాణిస్తున్నారు. టిక్కెట్ రేటు కూడా తక్కువగా వుండడంతో తోపులాటలు, సర్కస్ ఫీట్లు మధ్య ప్రయాణీకులు పయనిస్తున్నారు. యూనిట్ ట్రైన్‌లో మరుగుదొడ్లు లేకపోవడం పెద్ద ఇబ్బంది. నాలుగు గంటల పాటు కాలకృత్యాలు తీర్చుకోకుండా బిగపట్టుకొని కూర్చోవడం కష్టం. ట్రైన్‌లో కనీసం రెండు మరుగుదొడ్లు ఏర్పాటుకైనా చర్యలు తీసుకోవాలి. యూనిట్ ట్రైన్‌కు లభిస్తున్న ప్రజాదరణను దృష్టిలో పెట్టుకొని అదనంగా మరొకటి నడిపితే బాగుంటుంది.

నెల్లూరు టి.వట్టాలిరామయ్య

ప్రజాపథం అమలు సరిలేదు

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాపథం. దీనిలో భాగంగా గ్రామ గ్రామాలు తిరుగుతూ ఆయా గ్రామాల్లో వున్న సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరిస్తున్నారు. ఆదర్శ గ్రామాలలో ఇందిరమ్మ పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణం వేగిరంగా జరగడానికి వీలుపడుతుంది. అదేవిధంగా వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు ఎలా అమలవుతున్నాయి, అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయా లేదా తెలుసుకోవచ్చు. కాని ఎందువల్లనో నెల్లూరు జిల్లాలో ప్రజాపథం పకడ్బందీగా జరగడం లేదు. జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు ఖాయంగా వస్తుంది.

కొదవలూరు కె.రమణయ్య

నెల్లూరు ముచ్చట్లు

బిజీబిజీగా పాంచాల మంత్రి

పాంచాల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జిల్లాలో వుండిన తొమ్మిది రోజుల పాటు బిజీబిజీగా గడిపారు. 1తేది నెల్లూరు వచ్చిన ఆయన 9తేది వరకు ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్లు, సన్మానాలకు బ్రేక్ లేకుండా హాజరయ్యారు. ప్రజావథం కార్యక్రమంలో భాగంగా గూడూరు, కోవూరు, ఉదయగిరి, సూళ్లూరుపేట, రాపూరు, అల్లూరు, కావలి నియోజక వర్గాలను ఒక చుట్టు చుట్టేసి వచ్చారు. 9తేది నెల్లూరులోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సర్వేపల్లిలో ఆయన పర్యటన ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డిని పార్టీని సస్పెండ్ చేయడంతో రద్దయ్యింది. వెంకటగిరి, ఆత్మకూరు నియోజక వర్గాల్లో మాత్రం ఈసారి పాంచాల మంత్రి ప్రవేశించకుండా వెళ్లారు. ఈసారి ఈ పట్టణాల ప్రవేశం వుండవచ్చునేమో?

హెచ్చరిక నోటీసు

మా కక్షిదారులు అయిన వేదాయపాళెం నెల్లూరు కాపరస్తుడు నాయుడు దశరథరామిరెడ్డి గారి భార్య గిరిజమ్మ, కుమారుడు హేమంత్ కుమార్‌రెడ్డి గారలు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియచేయడమేమనగా ఈ దిగువ కనబరిచిన భూమి మా కక్షిదారులు 19.11.2005తేదిన మాదు రిజిష్టర్ విక్రయ పత్రములు ద్వార నెల్లూరు ఇందిరాభవన్ రోడ్డు కాపరస్తుడు గుళ్ళం వంటిరెడ్డి వద్ద నుండి కొనుగోలు చేసి స్వాధీనానుభవంలో వున్నారు. నెల్లూరు కొండాయపాళెం కాపరస్తులు కలపాటి వెంకటస్వామిగారి భార్య శేషమ్మ మరియు కుమారుడు జయపాల్, కుమార్తెలు చన్నమ్మ, సౌభాగ్యమ్మ, రాజులోరనమ్మ, పుష్పమ్మ, ధనమ్మ మరియు అలేఖమ్మ అనువారలు 16-7-1964 మరియు 10-7-1965 ఉమారెడ్డి మస్తానురెడ్డి వ్రాసి ఇచ్చిన రిజిష్టర్ పత్రములు చూపి ఈ దిగువ కనబరిచిన భూమిని అమ్మలకు ప్రయత్నము చేయుచున్నారని రూఢీగా తెలియుచున్నది. సదరు విక్రయ పత్రములు నెల్లూరు సబ్ రిజిస్ట్రేట్ ఆఫీ గారి కోర్టులో O.S.No:110/81 దావాలో అటాచ్‌మెంట్ ప్రకారం రద్దు పరిచి పై చెప్పిన కలపాటి శేషమ్మ మరియు ఆమె భర్త వెంకటస్వామికి హక్కు లేదని తీర్మానించి ఉన్నారు. కావున సదరు ఆస్తిని వారి వద్ద నుండి ఎవ్వరు కొనుగోలు చెయ్యవద్దు అని హెచ్చరించడమైనది. అట్లు కొనుగోలు చేసిన యెడల మా కక్షిదారులు తీసుకొనుటపోవు. క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులు అగుదురు. అట్టి విక్రయములు చెల్లనేరవు.

షెడ్యూలు

నెల్లూరు సిటీ పరిధిలోని పొదలకూరురోడ్డు గ్రామ S.No.24/2, పట్టా నెం.28లో Ac 1-52 సెంట్లు మాగాణి భూమి.

Sd/- **N.Sreenivasulu Reddy**, B.Sc., B.L.
Advocate
Gandhi Nagar, Nellore

చంద్రబాబును కలిసిన రాఘవ

నెల్లూరు స్థానిక సంస్థల స్థానం నుంచి శాసనమండలికి ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెల్చిన బొమ్మిరెడ్డి రాఘవేంద్ర, మే 6తేది తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబు నాయుడిని హైదరాబాద్‌లో కలిశారు. చంద్రబాబు ఆయన్ను పార్టీలో చేరమని ఆహ్వానించగా, రాఘవ సుముఖత వ్యక్తం చేసినట్టు భోగట్టా. రాఘవతో పాటు ఈ భేటీలో జిల్లా తెలుగుదేశం నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి పాల్గొన్నారు.

వడదెబ్బకు 12 మంది మరణం

గత వారంపది రోజులుగా జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. వడదెబ్బను తట్టుకోలేక ఈ వారంలో 12 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. వడగాలులు వీస్తుండడం, రాత్రుళ్లు ఉక్కుదీస్తుండడంతో జనం అల్లాడిపోతున్నారు.

పోలీసు అధికారుల సంఘం నేతపై వేటు

రెండు వారాల క్రితం పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఫోర్జరీ కులం సర్టిఫికేటు పొందు పర్చారన్న నేరంపై అరెస్ట్ చేసి జైలుకు పంపిన ఎస్పీ లక్ష్మిరెడ్డి, ఈ సంఘం మాజీ నేతనూ గురిచూసి కొట్టారు. నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పోలీసు అధికారుల సంఘం మాజీ అధ్యక్షుడు వి.మోహన్‌రావు, శ్రీహరికోటలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ షాహిదాతో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నాడని గూడూరు డిఎస్పీ గిరి చేసిన దర్యాప్తులో తేలడంతో ఎస్పీ వీరిద్దరిని సస్పెండ్ చేశారు.

సాయిదర్బార్‌ను దోచుకొన్నారు

నెల్లూరు బాలాజీనగర్‌లోని పద్మావతి నగర్ ప్రాంతంలో వున్న సాయిదర్బార్‌ను 8తేది తెల్లవారు జామున దొంగలు దోచుకొన్నారు. దర్బార్‌లోపల తీరువాలో వున్న ఏడున్నర కేజీల వెండి వస్తువులు, ఒకటిన్నర సవర బంగారు బొట్లు పట్టుకెళ్లారు. సాయిదర్బార్‌లో దొంగతనం జరగడం బాలాజీనగర్‌లో సంచలనం సృష్టించింది.

నెల్లూరులో అగ్ని ప్రమాదాలు

నెల్లూరులో 9తేది జరిగిన అగ్ని ప్రమాదాల్లో 10 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగింది. కొండాయపాళెంలోని వసంతోపు ప్రాంతంలో సుబ్బారావు, చలపతిరావు, గోవిందుల ఇళ్లు తగులబడడంతో నాలుగు లక్షల మేర నష్టపోయారు. పవలాకులతోటలోని ఉమామహేశ్వరరావు అనే వ్యక్తికి సంబంధించిన నాలుగు కోళ్ల ఫారాలు దగ్గమై ఆరు లక్షల రూపాయల మేర నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు వేల కోళ్లు కాలి బూడిదయ్యాయి.

డివి నారాయణరెడ్డికి డాక్టరేట్

నెల్లూరు నగరంలో హిస్టరీ బోధనలో తనకంటూ ప్రత్యేక శైలి కల్గిన ఎస్వీజిఎస్ డిగ్రీ కళాశాల హిస్టరీ లెక్చరర్ డివి నారాయణరెడ్డికి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసం 'వాటర్ మేనేజ్‌మెంట్ ఇన్ మీడీవల్ ఆంధ్ర'కు డాక్టరేట్ ఇచ్చారు. ఎస్వీ యూనివర్శిటీలోని పురావస్తు శాఖ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డికి పరిశోధనలో గైడ్‌గా వ్యవహరించారు.



పొగతోటలో నారాయణ పోలిక్లినిక్

నెల్లూరు పొగతోట నారాయణ మెడికల్ కాలేజ హాస్పిటల్‌కు అనుబంధంగా నడిచే నారాయణ సూపర్ స్పెషాలిటీ పోలిక్లినిక్‌ను పాంచాల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 9తేది సాయంత్రం ప్రారంభించారు. నారాయణ మెడికల్ కాలేజీలో పనిచేసే సూపర్ స్పెషాలిటీ వైద్యులంతా ఈ పోలిక్లినిక్‌కు వస్తారు.

అన్నదానం

నెల్లూరు ట్రంకురోడ్డులోని తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రం స్థాపకులు వెంకటసుబ్బయ్య జయంతిని పురస్కరించుకొని 9తేది అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని సత్రం ఛైర్మన్ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ ప్రారంభించారు. 500 మందికి పైగా పేదలకు కడుపు నిండుగా భోజనం పెట్టారు. సత్రం ట్రస్టీలు డాక్టర్ పిఎస్‌ఆర్‌కె మూర్తి, న్యాయవాది ఫణిరత్నం, కార్యనిర్వహణాధికారి బి.మధుసూధనరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మోడరన్ "ఐ" హాస్పిటల్ & రిసెర్చ్ సెంటర్

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, పొగతోట, నెల్లూరు. ఫోన్: 0861-2324868, 2306015

తేది: 13-5-07 ఆదివారం

ప్రముఖ లాసిక్ లేజర్ మరియు ఫ్యాకో సర్జన్

డా॥ జగదీష్ కుమార్ రెడ్డి

M.S., F.A.C.S (Madurai), F.C.R.S. (Germany)

శంకర్ 'ఐ' హాస్పిటల్, కోయంబత్తూర్ గారిచే

కంటి ఆపరేషన్లు నిర్వహించబడును

ముందుగా అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి.

డా॥ పి.ఎల్.రావు, ఫోన్: 2324868, 2306015



రైట్ డెసిషన్ తీసుకోండి!

ఇరవై ఒకటవ శతాబ్దపు విద్యతో 'నెల్లూరు' విద్యార్థుల విజయ పరిధిని మరింత విస్తృతం చేయడమే 'శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడెమి' లక్ష్యం. గాఢమైన విషయ పరిజ్ఞానంతో, శారీరక, మానసిక దారుఢ్యంతో, శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై అవగాహనతో... భవిష్యత్ సవాళ్ళను దీటుగా ఎదుర్కొనేలా విద్యార్థిని తీర్చిదిద్దడమే ఆశయం. వర్తమాన స్కూల్ విద్యలో మాత్రమే కాదు, ముందుందు ఎదుర్కోబోయే IIT(JEE), AIEEE, BITSAT, EAMCET మొదలైన నేషనల్ లెవల్ పోటీ పరీక్షలలోనూ అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు IIT ఫౌండేషన్ శిక్షణ అందించబడ్తుంది. ఇది 'శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడెమి' దార్శనికత... విజయాలు సాధించడంలో నెల్లూరు విద్యార్థుల నేర్పు రాష్ట్రస్థాయిలో చాటిచెప్పడానికే ప్రాధాన్యత!

కృష్ణారెడ్డి 'శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడెమి'ని ఎంపిక చేసుకోవడమంటే సముజ్వల భవిష్యత్ దిశగా సాగిపోవడమే... సాటిలేని మేటి విజయాలను సొంతం చేసుకోవడమే!

ప్రత్యేకతలు:

• ప్లేవే మెథడ్స్ • ఇండివిడ్యువల్ మరియు గ్రూప్ యాక్టివిటీస్ • ఇంటరాక్టివ్ టీచింగ్ మెథడ్స్ • ప్రాజెక్ట్ బేస్డ్ ఎడ్యుకేషన్ • సబ్జెక్ట్ టీచర్స్ ఆధ్వర్యంలో స్టడీ అవర్స్ • క్లాస్ VIII నుండి IIT ఫౌండేషన్ కోర్స్ • ఆధునికమైన సైన్స్ ల్యాబ్‌లు • ఇండోర్, అవుట్‌డోర్ స్పోర్ట్స్ • అత్యద్భుతమైన రెసిడెన్షియల్ వసతి

నర్సరీ నుండి క్లాస్ X కొరకై అడ్మిషన్లు ఆరంభమైనవి

Krishna Reddy's
SRI CHAITANYA ACADEMY
CHILDREN'S ACADEMY CONCEPT SCHOOL

NELLORE: Aditya Nagar, Opp. Children's Park. Mobile: 98668 66255, 98660 77112/113/114.
Corporate Office: A.I.R., By-Pass Road, TIRUPATI. Tel.: 0877-2246052.

జిల్లా రాజకీయాలు...

శరవేగంగా మారిపోయాయి!


రాజకీయాలలో వీరు వారు, వారు వీరు కావడానికి పెద్ద సమయం అక్కరలేదు; పెద్ద కారణం కూడా అవసరం లేదు. స్వంత లాభం కొంత కన్పిస్తే చాలు, నిన్న జరిగిందంతా మర్చిపోయి, కొత్త కలయికలు, కొగిలింతలతో పులకరించి పోవడం రాజకీయ వాదుల నైజం. అవకాశవాదం అని అనేది దీనినే. జిల్లా కాంగ్రెస్ రాజకీయాలలో ఒక్క వారంలో వచ్చిన పెను మార్పులు దీన్ని మరొకసారి నొక్కి వక్కాణించాయి.

శాసనమండలి ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి సి.వి.శేషారెడ్డి అనూహితంగా ఓటమి చవి చూశాడు. రాజకీయ నిరాదరణకు గురౌతున్నామన్న అసహనంతో, అక్కసుతో,




అబ్బ... ఇదేం రాజకీయం?

ఆక్రోశంతో చిరాకుగా పరాకుగా కాలం గడుపుతుండిన ఆనం రామనారాయణరెడ్డి వున్నట్లుండి పాంచాల మంత్రిగా ప్రమోషన్ పొందాడు. ఈ రెండు సంఘటనలు జిల్లా కాంగ్రెస్ రాజకీయాలను వూహకు కూడా అందని మలుపులు తిప్పాయి. ఒక్కసారిగా అంతా తారుమారు. వారు వీరై పోయారు. వీరు వారుగా మారుతున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, వేదిక దిగక ముందే రామనారాయణరెడ్డిని పుష్పగుచ్ఛంతో, ఉన్నిశాలువాతో సత్కరించి అందరినీ ఆశ్చర్యపరచారు పాత మంత్రిణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి. రాజభవన్‌లో ఆ సమయంలో వుండిన కాంగ్రెస్ వాదులంతా ఆశ్చర్యంతో అట్టే నోరు వెళ్లబెట్టేశారు. ఆమె చర్యకు ప్రతిచర్యగా కాబోలు, పాంచాలమంత్రి



ఆదాల... ఆయనెవరు?


కూడా భేషజం వదలి వరసగా మూడు రోజుల పాటు నేదురుమల్లి నివాసంలో హాజరు వేయించుకున్నాడు. ఆనం సోదరులు తనను అవమానిస్తున్నారని, ఏడిపిస్తున్నారని కంటనీరు పెట్టుకుని కూడా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన రాజ్యలక్ష్మమ్మ ఆమేనా, తమకు పదవి దక్కకుండా చేసిందన్న కక్షతో సందు దొరికితే చాలు వెటకారపు మాటల



ఈనాటి ఈ బంధమేనాటిదో...

ఈటెలతో కుళ్లబొడిచిన ఆనం రామనారాయణరెడ్డి ఈయనేనా అని జనం నివ్వెరపోయి చూడక తప్పలేదు ఈ మార్పును.

ఇంతలో శాసనమండలి ఎన్నికలలో సివి శేషారెడ్డి ఓటమికి కారకులన్న నెపంతో ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడులను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశాడు పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు. ముందుగా ఎవరికీ, ఏ మాత్రం ఊహ కందని పరిణామం ఇది. టీవి ఛానళ్లలో ఆ వార్త వచ్చే సమయానికి ప్రభాకరరెడ్డి విమాన ప్రయాణంలో గాలిలో వున్నాడు. దిగిన తర్వాత కానీ అది



ఔరా... ఏమి చేయాలి?

చెవిన పడలేదు. ఆయన సస్పెన్షన్ వార్త వెలికి రావడమే ఆలస్యం, ఆదాల అంటే ఎవరో తమకు తెలియదన్నట్లుగా అమాయక ముఖం పెట్టేశారు ఆనం సోదరులు. కేంద్రమంత్రిణి పనబాక లక్ష్మి ఆనం వివేకానందరెడ్డికి ఫోన్ చేసి, ప్రభాకరరెడ్డి ఇంటివరకు వెళ్లి పలకరించి వద్దామా అని అడిగితే, వినకూడని వార్త ఏదో విన్నట్లు ఉలిక్కిపడ్డారట ఆయన. అధిష్టానం సస్పెండ్ చేసిన వారి ఇంటికి మనం వెళ్తే ఇంకేమైనా వుందా, ఉద్యోగాలు ఊడిపోవూ అని భయం ప్రదర్శించారట. ఒక్క రోజులో ఆనం వారిలో వచ్చిన ఆ మార్పు చూసి పనబాకకు నోటమాట రాలేదు.


ఈ. దిగ్భ్రాంతి చాలదన్నట్లు, పాంచాల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గూడూరు నియోజక వర్గంలో పాతమంత్రి రాజ్యలక్ష్మమ్మతో కలిసి పర్యటించారు. రెట్టవల్లిలో జరిగిన ఒక సభలో ఇద్దరూ పోటీలు పడి ఒకరిని ఒకరు పొగడ్తల వర్షంలో తడువుకున్నారు. ఆ పరిణామం పనబాక లక్ష్మికి ఒంటి మీద తేళ్లు జెర్రులు పాకించినంత కంపరం కల్గించింది. అందుకు ప్రతిగా, అదే నియోజక వర్గంలో తను మెట్టినిల్లు వున్న ఊరులో తానూ ఒక సభ పెట్టి పాంచాల మంత్రిని రమ్మని పిలిచారామె. కానీ, రామనారాయణరెడ్డి ఆ ఆహ్వానాన్ని తిరస్కరించారు. స్థానిక ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావు పెట్టే సభలకు తప్ప మీరు జరిపే వాటికి నేను రాలేను అని సవినయంగా విన్నవించాడు. నాలుగైదు నెలల క్రితం అదే ఊళ్లో తానొక కార్యక్రమం పెట్టి పిలిస్తే ఎగబడి రావడమే కాక, తను విప్లవ నాయకురాలని పొగిడి, జీవితకాలం మీ వెంటే



ఇంతలో ఎంత మార్పు?

నడుస్తామని నమ్మబలికిన వారు వీరేనా అని నివ్వెర పోవడం పనబాక వంతైంది. దానితో విరక్తి చెందిన ఆమె ఆనం వారిని వదిలేసి, ఆదాలతో చేతులు కలిపి కొత్త రాజకీయ కూటమి ఏర్పాటుకు సంకల్పించారు.

ఈ పరిణామాలతో జిల్లా రాజకీయాలలో వర్గ సమీకరణలు సమూలంగా మారిపోయాయి. నిన్నటి వరకు చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన ఆనం, ఆదాల వర్గాలు ఇప్పుడు ఒకరి ముఖం ఒకరు చూసుకోవడానికి సిగ్గు పడుతున్నాయి. పనబాక తమ పాలిట దేవత అని కీర్తించిన ఆనం సోదరులు ఇప్పుడామెను చూసి చిరాకు పడుతున్నారు. ఈ పీడ ఎట్లా వదిలించుకోవాలా అని చూస్తున్నారు. నిన్నటి వరకు తమ మధ్యలో పచ్చగడ్డి వేసినా



దరిచేరే దారేది?

భగ్గుమని మండుతుందన్నంత ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిన ఆనం, నేదురుమల్లి వర్గాలు నిన్ను వదలి నేను వుండలేనులే, ఇది నిజములే అని డ్యూయట్లు పాడుకొంటున్నారు. ఆనం వారిని నమ్మి నేదురుమల్లితో పీటీ పెట్టుకున్న నెలవల సుబ్రహ్మణ్యం వంటి వారు నడి సముద్రంలో నావ నుంచి జారిపడిన వారి వలె, దరి చేరే దారేదిరా భగవంతుడా అని దిక్కుమొఖా



నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్ వద్ద జరిగిన ప్రజాపథంలో కార్యక్రమంలో ఆనం సోదరుల మధ్య ముభావంగా నిలబడి వున్న కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి

లేసుకొని వున్నారు.

మొత్తం మీద జిల్లా కాంగ్రెస్ రాజకీయం ఒక్క వారంలో తలక్రిందులై పోయింది. నిన్నటి వరకు శత్రువులుగా మసలు కొట్టినవారు స్నేహితులైనారు; మిత్రులుగా మసలిన వారు ముఖాలు చూసుకోలేని పరిస్థితి కల్పించుకొంటున్నారు. ఈ మార్పులు జిల్లా వరకు మాత్రమే పరిమితమయ్యేట్లు లేవు. రాష్ట్ర రాజకీయాలలో శరవేగంగా తట స్థిస్తున్న పరిణామాల ప్రభావం వీటి మీద పడక తప్పేట్లు లేదు.

కుబేర వ్రతంతో సిరి సంపదలు

ఇహము - పరము

సకల సంపదలు, అష్టైశ్వర్యాలను కలిగించేదే కుబేర వ్రతం. కుబేర ధనలక్ష్మి వ్రతాన్ని చేసిన వారికి సంపద చేకూరడంతో పాటు, వారి ఇంట్లో ధనలక్ష్మి ఎప్పుడూ కొలువై వుంటుందని పండితుల అభిప్రాయం. శివుని అనుగ్రహం వల్ల ఉత్తర దిక్పాలకుడు కావడమే గాక నవ నిధులకు అధిపతియైన వాడు కుబేరుడు. ఈ వ్రతాన్ని ఆచరించే ముందుగా గణపతి పూజ చేయాలి. తెల్లని వస్త్రంపై పసుపుతో గణపతిని ప్రతిమగా చేసి కలశం పెట్టి గణపతిని పూజించిన



అనంతరం కలశానికి పూజలు నిర్వహించాలి.

అస్మిన్ కలశే సమస్త తీర్థదీపః
తదాగ్రే ఆరోగ్య ధనలక్ష్మీ సంపన్న
శ్రీ చిత్రరేఖ సమేత కుబేరస్వామి నమః

అంటూ స్వామిని ఆవాహన చేయాలి. పసుపు, కుంకుమలు, తమ పాకులు, వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించాల్సి వుంటుంది. కుబేర యంత్రాన్ని వుంచైనా ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు.

ధనలక్ష్మీ సమా యుక్త కుబేర వరదాయక-అశ్వ వాహన హే స్వామిన్ ధ్యాయామి మనసా అంటూ ధ్యానం చేస్తారు.

కుబేర వ్రతం చేసిన వారికి సకల సంపదలు, అష్టైశ్వర్యాలు కలగడతంతో పాటు ఆరోగ్య సంపద కలుగుతుందని పురోహితులు మాడభూషి సంపత్ స్వామి చెప్పారు. ఈ వ్రతాన్ని స్త్రీ, పురుషులు ఎవరైనా చేయవచ్చు. కుబేర వ్రతం చేసేటప్పుడు వ్రతం పూర్తయ్యేదాకా ఉపవాసం వుంటే మంచి ఫలితాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. సంపదలు కలగాలని అనుకొనేవారు కుబేర వ్రతాన్ని నిరభ్యంతరంగా చేయవచ్చు.

మూడేళ్లలో ప్రభుత్వం సాధించిన ఘనత

కుంభకోణాలే!

ఐదేళ్లకోసారి ఎన్నికలు రావడం, రాష్ట్రంలో ఏదో ఒక పార్టీ విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టడం జరుగుతూ వుంటుంది. గత శాసనసభ ఎన్నికల్లోనూ తొమ్మిదేళ్ల పాటు రాష్ట్రాన్ని

ప్రభుత్వం వైఫల్యం

ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం లేదు. కొన్ని పథకాలు ప్రవేశ పెట్టినా అవి ఆర్భాట ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి తప్ప సక్రమంగా ప్రజల దరిచేరడం




టి.వి.భానురాజు
సిపిఎం జిల్లా కార్యదర్శి.

లేదు. నిర్దిష్టంగా పేదలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందడం లేదు. ప్రభుత్వం పేదలకు భూములు పంచుతామని చెప్పి వాగ్దానం చేసిందే తప్ప దానిని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమైందనే చెప్పాలి. ఈ ప్రభుత్వంలో జరిగినంత అవినీతి, భూ ఆక్రమణలు రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ లేవనే చెప్పొచ్చు. విచ్చలవిడిగా ఎవరికి వారు అందినంత దోచుకోవడమే తప్ప ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధికి కార్యక్రమాలు చేద్దామన్న ఆలోచనే ప్రభుత్వానికి లేదు. జిల్లాలోనూ వేల ఎకరాలు ప్రముఖుల చేతిలో వున్నాయి.

పాలించిన తెలుగుదేశం ప్రభుత్వ విధానాలకు విసిగి వేసారిన ప్రజలు తెలుగుదేశం పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం, అది గద్దెనెక్కేలా చేయడం తెలిసిందే. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మే 14తేదీకి మూడేళ్లు పూర్తి కావస్తోంది. ప్రతిపక్ష నేతగా వైఎస్ సాగించిన ఆందోళనలు, పాదయాత్రలతో రాష్ట్ర ప్రజలకు ఆయనపై ఎంతో నమ్మకం పెరిగింది. రాజశేఖరరెడ్డి పాలనలో తమ బతుకులు బాగుపడతాయని అటు రైతులు, ఇటు సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు. దీనికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో వైఎస్ ఎన్నో హామీలు ఇచ్చారు. తమది పేదల ప్రభుత్వం, రైతుల ప్రభుత్వమని చెప్పారు. తాము అధికారం చేపట్టిన తర్వాత ఏ ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోరాదని, వారిని అన్ని విధాలా ఆదుకొంటామని హామీల మీద హామీలిచ్చారు. కాని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అందరికీ తెలిసిందే. పాలనా యంత్రాంగంపై పట్టులేక పోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చీకాకులు సృష్టిస్తుంది. ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టి పారదర్శకతతో, జవాబుదారీతనంతో పాలన సాగిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చేతల విషయానికి వచ్చేసరికి పూర్తి భిన్నంగా వ్యవహరించారనాలి. రాష్ట్రంలో పెద్ద ఎత్తున జలయజ్ఞం పేరుతో నీటి ప్రాజెక్టులు నిర్మిస్తానన్న ముఖ్యమంత్రి ఆ దిశగా కోట్లాది రూపాయలను ఆర్జించారన్న ఆరోపణల మధ్య పనులు ప్రారంభించడం జరిగింది. అక్కడ నుంచే రాష్ట్రంలో అవినీతి పర్వం ప్రారంభమైంది. ప్రాజెక్టు పనుల కాంట్రాక్టులను తన అనుచరులు, బడా కాంట్రాక్టర్‌లు, బంధుగణానికి ఇవ్వడంతో కోట్ల రూపాయలు చేసుకొన్నాయి. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి బావమరిది, కడప మేయర్ రవీంద్ర నాథ్‌రెడ్డి దెందులూరులో కొంత భూమిని ఆక్రమించుకోవడం తెలిసిందే. మరోపక్క ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పలు కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయి. వోక్స్‌వ్యాగన్, ఫ్యాబ్‌సిటీ, సిఎం స్వంత జిల్లాలో డిఎస్‌సి కుంభకోణాలు ఆ కోవలోనివే. పలు కుంభకోణాలు బయట పడుతున్నా వాటిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదు. దీనిమూలంగా ఇటువంటివి లెక్క

జనగళం



కుంభకోణాలమయం

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలమయం. ఏ కోణం నుంది చూసినా అవినీతి, కుంభకోణాలే. జలయజ్ఞం పేరుతో మొదలైన అవినీతి రింగురోడ్డులాగా ఎన్నో వంకర్లు తిరుగుతూ విశృంఖలంగా, విచ్చలవిడిగా సాగుతోంది. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి ప్రజలపై ఏ మాత్రం ప్రేమ లేదు. ప్రజాస్వామిక విలువలన్నా గౌరవం



కె.ఆంజనేయరెడ్డి
కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

లేదు. అవినీతి పరులకు, భూకబ్జాదారులకు స్వేచ్ఛను కల్పించి వారికి వెన్నుదన్నుగా నిలవడం సిగ్గుచేటు. రాష్ట్ర రాజధానిలో ఎక్కడ చూసినా కడప రౌడీల దందాలు పెచ్చు మీరుతున్నాయి. ఎక్కడ భూమి కనిపించినా ఆక్రమించేస్తున్నారు. ముఖ్యమంత్రి బంధువులు, స్నేహితులు రాష్ట్రాన్ని దోచుక తింటున్నారు. పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా రాష్ట్రంలో జరిగే భూ ఆక్రమణలు, అవినీతి, కుంభకోణాలపై వార్తలు వస్తున్నా ముఖ్యమంత్రి ఏ మాత్రం స్పందించక పోవడంతో అవినీతిపరులు పేట్రేగి పోతున్నారు.

పేదల గూర్చి పట్టించుకోవడం లేదు - బీద రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల గురించి పట్టించుకోవడం లేదు. మాటల్లో మాత్రం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెబుతున్నా చేతల్లో అవి అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ పెద్దల్లో అవినీతి, సిఎం బంధువుల అక్రమార్జనకు తప్ప రాష్ట్ర ప్రజలకు ఏమి ఒరిగింది. అధికారంలోకి వచ్చిందే ఆస్తులు సంపాదించడానికి, కోట్ల రూపాయలు కూడబెట్టుకోవడానికి అన్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారు. ఎక్కడ చూసినా కబ్జాలే. ఏ



పథకంలో చూసినా అవినీతే. రోజూ ఏదో ఒక అవినీతి, అక్రమాలు వెలుగు చూస్తున్నా ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లయినా లేదు. మా పార్టీకి చెందిన పరిటాల రవీంద్రను హత్య చేయించిన సూరి నుంచి డిపెప్‌లో కుంభకోణానికి పాల్పడిన సరసాదేవికి సన్నిహితుడైన సూరీడు వరకు అందరినీ వెనకేసుకొని రావడం, వారికి వెన్నుదన్నుగా ముఖ్యమంత్రి నిలవడం దారుణం. ఇది ప్రభుత్వ పాలనా లేక రాక్షస పాలనా అన్న అనుమానం కలుగుతోంది.

రౌడీదర్బార్ నడుస్తుంది



మిడతల రమేష్
భారతీయ జనశక్తి జిల్లా కన్వీనర్

రాష్ట్రంలో ప్రభుత్వం లేదు. రౌడీదర్బార్ నడుస్తుంది. ఎక్కడ చూసినా కడప గూండాల రాజ్యమే. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా తమ ఆస్తులు పెంచుకొనేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రాధాన్యమిచ్చారు. ఫ్యాబ్‌సిటీ పేరుతో వందల కోట్ల విలువ చేసే భూమి ధారాదత్తం చేశారు. ఎల్లంపల్లి భూసేకరణలోనూ అంతా అవినీతే. వోక్స్‌వ్యాగన్ పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినా ముఖ్యమంత్రి ఏ మాత్రం స్పందించలేదు. జలయజ్ఞంలో ప్యాకేజీల పేరుతో ఎక్కువ మొత్తం టెండర్లు వేసి కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లు దోచుకొన్నారు. రైతుల ఆశలను ప్రభుత్వం నెరవేర్చలేక పోయింది. యల అవినీతికి తెరలేచింది. ప్రాజెక్టుల పేరుతో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రతిపక్ష పార్టీలన్నీ పెద్ద ఎత్తున ఎండగట్టడం, మిత్రపక్షంగా వుండిన సిపిఎం పార్టీ సైతం జలయజ్ఞం పేరుతో ప్రభుత్వం ధనయజ్ఞం చేస్తోందని, అవినీతిని ప్రోత్సహిస్తున్నదని విమర్శించింది. జలయజ్ఞం నుంచి మొదలైన ఈ అప్రతిష్టలో ప్రభుత్వం, పార్టీ శాసనసభ్యులు, ముఖ్యులు గడిచిన మూడేళ్లలో అవినీతి ఊబిలో కూరుకున్నారు. రింగురోడ్డు పేరుతో అస్మదీయుల భూములకు కోట్ల రూపాయల ధర కల్పించడం, కాని వారి భూములను లాక్కోవడంతో రింగురోడ్డు పైనా పెద్ద ఎత్తున రగడ జరిగింది. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో హత్యలు పెరిగిపోయాయి. ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు ఎక్కువ మంది హత్యగావించబడ్డారు. హత్యాకాండను ఆపడంలోనూ, శాంతి భద్రతలను కాపాడడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే చెప్పాలి. ఎవరెన్ని తప్పులు చేస్తున్నా ముఖ్యమంత్రి వీరికి వెన్నుదన్నుగా నిలవడంతో ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారు. మరోవైపు రాష్ట్రంలో భూకబ్జాలు పెచ్చు మీరాయి. రాష్ట్ర రాజధాని మొదలుకొని ప్రతి పట్టణం లోని వందలాది ఎకరాల భూమిని ముఖ్య మంత్రి బంధువులు, అనుచరులు, నాయకులు ఆక్రమించుకోవడం వంటి సంఘటనలు చోటు

పాలకుల్లో చిత్తశుద్ధి లేదు



వి.రామ్మోహన్
నెల్లూరు.

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా రాష్ట్రాభివృద్ధికి నిర్దిష్టంగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రకటనలకు పరిమితమవ్వడం తప్ప పేద ప్రజలకు, సామాన్య ప్రజానీకానికి, నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధి, అభివృద్ధిపనులు చేయడం లేదు. ఇతర రాష్ట్రాలు అభివృద్ధి బాటలో పయనిస్తుంటే మనరాష్ట్రంలో మాత్రం అధికార పక్షానికి చెందిన నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ అభివృద్ధిని గాలికి వదిలేశారు. ప్రజల నమ్మకంతో గెలిచి అధికారం చేపట్టినపుడు ప్రజోపయోగ కార్యక్రమాలు కొన్నయినా చేపట్టాల్సిన అవసరం లేదా? ఇప్పటికైనా రాజశేఖర్‌రెడ్డి తన ప్రభుత్వం పనిచేస్తున్న తీరును తెలుసుకొంటే మంచిది.

ఘనకనకసువర్ణం 16

రావినూతల సువర్నా కన్నన్

జరిగిన కథ

తన గదిలో నీళ్ళు రాకపోవడం, పరుపుపై పుర్రెలు, బొమికలు వుండడంతో భయపడి పోతుంది కావేరి. ఈ విషయాలను ఫోన్ చేసి భార్గవ్‌కు చెప్పడంతో విచారించను ఆయన ఇంటికి వస్తాడు. చిన్న విషయాలకు భయపడితే ఎలాసంటూ ప్రతినిత్యం ఆఫీసుకు రమ్మని సలహా యిస్తాడు. ఇక చదవండి...

కావేరికి కారు డ్రైవింగ్ రావడమే కాదు. లైసెన్స్ కూడా వచ్చేసింది. అయితే ఇదంతా ఇంట్లో ఎవరికీ తెలియదు. ఒక్క శశాంక్‌కు తప్ప. పొమ్మన్లేక పొగపెట్టినట్టు, సుమిత్ర, పిల్లలు కావేరిని తిట్టకుండానే మరింత పిరికిదాన్ని చేస్తున్నారు. భార్గవ్, శశాంక్ చెప్పే ధైర్య వచనాలేం ఆమెకు వంట బట్టినట్లు కనిపించడం లేదు. ఆ రోజు పొద్దున్నే టిఫిన్ చేస్తున్న కావేరి దగ్గరి కొచ్చింది సుమిత్ర. ఇంత నవ్వు ముఖానికి పులుముకుని. ఏవిటే ఆ తిండి! మరో రెండు గారెలు వేసుకో! పెళ్లి కావలసిన పిల్లవి. ఆ మాత్రం తినకపోతే ఎలా? అసలే ఆ దెయ్యాల గొడవతో తిండి, నిద్రలేక చిక్కి సగమై పోయావు. ఇలా అయితే లాభం లేదమ్మా! రేపంతా నన్నే ఆడిపోసుకుంటారు. పిల్లకి సరిగ్గా తిండి పెట్టడం లేదని! నవ్వుతూనే మరో రెండు గారెలు కావేరి ప్లేట్‌లో వేసింది. ఆమె ఒద్దని గోల పెడుతున్నా వినకుండా. దెయ్యాలేమిటమ్మా! ఆ దెయ్యాలూ, భూతాలూ అంతా భ్రమే అని కావేరమ్మ గ్రహించేసింది. అయినా ఈ రోజుల్లో దెయ్యాలేం వుండవని చదువుకున్న తల్లి ఆమెకి మాత్రం తెలియదా అన్నాడు భీముడు. అతని మాటలకు ఒళ్లు మండిపోయింది సుమిత్రకి. అయినా బైట పడకుండా - అయితే మంచిదే. మనింట్లో జరిగే దారుణాలు చూసి... ఇదెక్కడ మతి పోగొట్టుకుంటుందో అని హడలిపోయాననుకో! అవును భీముడూ, మొన్న వినోద్ మెహతా గారి కోడలు... చేసిన గొడవ అంతా ఇంతా కాదు. ఆ పిల్లకి నేపాళి దెయ్యం పట్టిందట! ఇదేదో మానసిక వ్యాధనుకుని ఆ మెహతా గారు సైకియాట్రిస్ట్ దగ్గరికి తీసుకెళ్తే, ఆ డాక్టర్ని కొట్టినంత పనిచేసిందా పిల్ల. అది చూసి హడలిపోయాడు ఆ డాక్టర్.

ఇది జబ్బు కాదు బాబోయ్! నిజంగా నేపాళి దెయ్యమే! అంటూ వాళ్లని పంపేసి వారం రోజులు మంచ పట్టాడట! చెప్పలేం నాయనా! కాలం ఏదైనా, మంత్రాలు, తంత్రాలూ, దెయ్యాలూ, భూతాలూ మాత్రం శాశ్వతంగానే వుంటాయి అంటూ పెద్ద లెక్చరిచ్చింది. కావేరి కళ్లు భయంతో రెపరెపలాడాయి. అది గమనించిన సుమిత్ర మనసులో ఆనందిస్తూనే... నువ్వేం భయపడకు కావేరీ! మనకి మీ అమ్మానాన్నల దీవెనలు ఎప్పుడూ వుంటాయి. వాళ్లు



మనల్ని కనిపెడుతూనే వుంటారు. నేపాళీ దెయ్యం కాదు కదా... దాని బాబులాంటి దెయ్యం వచ్చినా తరిమి బాదిద చేసేస్తారు. నువ్వు మాత్రం ధైర్యంగా వుండాలి! అంది మరికాస్త చట్నీ వేస్తూ. తర్వాత భీముణ్ణి, మిగతా పనివాళ్ళకి ఏవో పనులు చెప్పి అక్కణ్ణుంచి పంపేసింది. ఆమె ఏదో చెప్పాలనుకుంటోందని కావేరి కాదు... అంతా గ్రహించారు. కావేరీ! తరచూ బైటికెళ్తున్నావు కదా? అప్పుడప్పుడు శశీ వస్తున్నాడు. సినిమాలకా? అయితే ఫర్లేదు. మధ్య మధ్య సినిమాలూ, షికార్లు కూడా వుండాలి! నవ్వింది సుమిత్ర.

లేదు పిన్నీ! గుళ్లోకెళ్తున్నాం! అంది కావేరి అమాయకంగా. గుళ్లోకా? గుళ్లకీ గోపురాలకీ వెళ్లాల్సిందే. కానీ ఇంత తరచూనా? ఇప్పుడు కావాల్సింది దైవచింతనా, వైరాగ్యమూ కాదు కావేరీ... సరదాలూ, షికార్లూ, పెళ్లిళ్లు, పేరంటాలూ... అన్నట్టు పెళ్లంటే గుర్తొచ్చింది. లక్ష్మీ జ్యూయలరీ గోపీనాథ్ గారమ్మాయి పెళ్లి కార్డొచ్చింది చూశావా? యథాలాపంగా అన్నట్టు అంది సుమిత్ర. లేదు పిన్నీ! ఏదో గుర్తు తెచ్చుకుంటూ అంది కావేరి. అయ్యో బాబాయి చెప్ప లేదా? రేపు రాత్రికే పెళ్లి. ఆయన స్వయంగా వచ్చి చెప్పారట. మనందర్నీ రమ్మని. అంతేనా... పదిసార్లు ఫోన్ చేశాడట కూడా. రాకపోతే ఊరుకునేది లేదని. అందుకే వెళ్లాదమనుకున్నాం! వెళ్లండి పిన్నీ! వెళ్లడమేమిటి నీ మొహం! వెళ్దాం అను! నువ్వు లేకుండానా! మీ నాన్నగారికీ, ఆ గోపీనాథ్ గారికీ మంచి స్నేహం కూడా వుందట! నువ్వు లేకుండా వెళ్తే బావుంటుందా మా మొహాన వుమ్మేయ్యరూ! చనువుగా అంది సుమిత్ర.

విస్తుపోయింది కావేరి. ఏ ఫంక్షన్‌కెళ్లినా జనార్దన్ దంపతులు, కాకపోతే పిల్లలతో కలిసి వెళ్లడమే తప్ప, తనొకతి ఇంట్లో వుందన్న సంగతే వాళ్లు మర్చిపోయారు. మరి... వెళ్దామా? మృదువుగా అంది సుమిత్ర. కావేరి మొహం వెలిగిపోయింది. ఎక్కడలేని వుత్సాహమూ వచ్చింది. వెళ్దాం పిన్నీ! అంది గభాల్న! వాళ్లు చాలా గొప్పవాళ్లట కదూ?

ఆ! చాలా గొప్పవాళ్లు! చిన్నప్పుడు వాళ్లింటికి అమ్మా వాళ్లతో కలిసి ఓ ఫంక్షన్‌కెళ్లాను. అబ్బో! ఎంత గ్రాండ్‌గా చేశారో! అంది కావేరి ఆ ఫంక్షన్ తాలూకు వైభవాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ.

నిజమే నేనూ విన్నాను. అందుకే రేపటికి నగలన్నీ సిద్ధం చేసుకో! అలాంటి చోటికి సాదాసీదాగా వెళ్తే బావుండదు. సిద్ధం చేసుకోవడానికేం వుంది పిన్నీ. ఇనప్పెట్టెలోంచి తియ్యడానికి రెండు నిమిషాలు పట్టదు! నవ్వింది కావేరి. ఇబ్బందిగా చూసింది సుమిత్ర. ఈ ఉపోద్ఘాతమూ, ఈ ప్రేమాభిమానాలూ చూపించింది ఇంట్లో వుండే ఇనప్పెట్టెల్లోని నగల కోసం కాదు. లాకర్లలో వున్న వజ్రాల ఆభరణాలని, ఈ రూపేణా తెప్పించి, తెలివిగా ఇంట్లోనే వుంచి కరి మింగిన వెలగా పండులా మాయం చేసెయ్యాలని ఆమె ఆలోచన.

అవి కాదే... నేను చెప్పింది వజ్రాల నగల గురించి. అంత పెద్దవాళ్లింటికి వెళ్తున్నప్పుడు మనమూ పెద్ద ఎత్తునే వెళ్లాలిగా. ఆ పెళ్లికి ఒంటినిండా డైమండ్స్ నగలు పెట్టుకుంటే ఆ దర్జానే వేరు! ఏమంటావ్?

నిజమే! అయితే బేంకెళ్లి తెద్దాం. లాకరు తాళాలు తీసుకురా! ఉత్సాహంగా అంది సుమిత్ర. లాకర్ తాళాలు నా దగ్గరెక్కడున్నాయి పిన్నీ! అవి భార్గవ్ అంకుల్ దగ్గరున్నాయిగా! భార్గవ్ దగ్గరా? అవును. అన్నీ ఆయన దగ్గరే వున్నాయి. ఇంట్లో ఇనప్పెట్టె తాళాలు మాత్రం నా దగ్గరున్నాయి. మరైతే... ఆ నగలు పెట్టుకోవడానికి కుదరదా? సుమిత్ర గొంతులోంచి తీక్షణత వచ్చేసింది. ఎందుక్కుదరదు! ఇప్పుడే అంకుల్‌కి ఫోన్ చేసి కీస్ తీసుకు రమ్మంటాను! తెస్తాడా? అనుమానంగా అంది సుమిత్ర. కచ్చితంగా తెస్తారు. ఆ మధ్య బర్త్‌డేకి, నగలు పెట్టుకుంటావా అనడిగారు కూడా. నేనే వద్దన్నాను. అవన్నీ అమ్మ నగలు కదా. నా నగలేమో ఇప్పుడు పెట్టుకోలేను. అందుకే ఒద్దన్నాను! నేనడిగితే తప్పకుండా పనులన్నీ మానుకుని మరీ తెస్తారు! రవంత గర్వంగా అంది కావేరి. సుమిత్ర మొహంలోకి మళ్లీ కాంతి వచ్చింది. అయితే ఆ కీస్ తెమ్మని వెంటనే ఫోన్ చెయ్యి! అంది తొందర పెడుతూ - కావేరి ఆఫీస్‌కి ఫోన్ చేసింది. అదృష్టవశాత్తూ భార్గవ్ దొరికాడు. కావేరి విషయం చెప్పింది. ఇప్పుడే తెస్తున్నాను! అని ఫోన్ పెట్టేశాడు భార్గవ్. ఏమన్నాడు? ఆతృతగా అడిగింది సుమిత్ర. ఇప్పుడే తెస్తానన్నారు! అంది కావేరి సన్నగా నవ్వుతూ. సుమిత్ర మొహం దివిటీలా వెలిగిపోయింది. అప్పుడే అతి విలువైన వజ్రాభరణాలన్నీ తన స్వంతం అయిపోయి నట్టు అనుభూతి చెందింది. ఆ నగలు ఇంటికొచ్చాక ఎట్టి పరిస్థితు ల్లోనూ వాటిని మళ్లీ లాకర్లలోకి వెళ్లనీయకూడదని ఎప్పుడో నిర్ణయించుకుందామె.

అరగంటలో భార్గవ్ వచ్చేశాడు. ఇంత మొహం చేసుకుని ఆహ్వానిస్తూ - గోపీనాథ్ గారమ్మాయి పెళ్లి...అందుకే... అంటూ సగంలో ఆపేసి పెద్ద జోక్ అన్నట్టు నవ్వేసింది సుమిత్ర. అవును నాకూ వచ్చింది ఇన్విటేషన్! వెళ్లాలి కూడా! భార్గవ్ కూడా నవ్వాడు. అంకుల్! కీస్ తెచ్చారుగా! అంది కావేరి పసిపిల్లలా. ఇదిగో! నాలుగు లాకర్ల కీసూ తెచ్చాను. నీకేం నగలు కావాలంటే ఆ నగలు తెచ్చుకోవచ్చు! నవ్వాడతను కీస్ చూపిస్తూ. సుమిత్ర కళ్లు తళుక్కుమన్నాయి. థ్యాంక్స్ అంకుల్! అంది కావేరి. అవును... శశి లేడా? అన్నాడు భార్గవ్ మేడ మెట్లకేసి చూస్తూ. ఏం పనుంది... జాగింగ్ అంటూ గంటలకొద్దీ పరిగెడతాడుగా. కాఫీ తాగి వెళ్లినవాడు ఇంతవరకూ అతీగతీ లేడు. ఏమిటో భార్గవ్ గారూ. వాడు తిండి గురించి అస్సలు పట్టించుకోడు. అనవసరంగా నిట్టూర్చింది సుమిత్ర. ఆ వయసే అలాంటిది! నవ్వాడు భార్గవ్. సుమిత్రే స్వయంగా కాఫీ అందించిందతనికి. నౌకర్లు పనిలో వున్నారంటూ.

అతను కీస్ ఇచ్చి ఎప్పుడెళ్లిపోతాడా అని చూస్తోందామె. స్నానమై పోయిందా కావేరీ? వాచ్ చూసుకుంటూ అన్నాడు భార్గవ్.

అయిపోయిందంకుల్! అందామె అతనికెదురుగా కూర్చుంటూ. పెళ్లి రేపు కదూ? అవునంకుల్! నీ లాకర్‌లోని నగలా! అమ్మగారి లాకర్‌లోని నగలా? నవ్వుతూ అన్నాడు భార్గవ్. నా లాకర్లోని నగలు... నీ పిల్లలకి పనికొస్తాయి. ఒక్క బంగారు జడ మాత్రం ఇప్పుడు కూడా ధరించవచ్చు! ఆమె మాట పూర్తి కాకుండానే నవ్వుతూ అన్నాడు భార్గవ్. కావేరి కూడా సిగ్గుగా నవ్వింది.

ప్రస్తుతానికి అమ్మగారి డైమండ్ నగలు కొన్ని తీసుకో... బావుంటాయి! అన్నాడతను. ఆమె సుమిత్రకేసి చూసింది. మరి తొందరగా బయల్దేరు! నాకవతల చాలా పనులున్నాయి! లేస్తూ అన్నాడతను. మీరు కీస్ ఇచ్చెళ్లండి! నేనూ, కావేరీ వెళ్లి తెచ్చుకుంటాం! అంది సుమిత్ర కీస్ కోసం చెయ్యి చాస్తూ. సారీ! ఆ కీస్ ఎవరికీ ఇవ్వకూడదు. లాకర్ తియ్యడానికి మరో ఇద్దరి అనుమతి కూడా తీసుకుని, మళ్లీ తీసిన నగలు పెట్టేటప్పుడు కూడా వాళ్లుండాలి. నేనూ, కావేరీ వెళ్లి తెస్తాం. మీరుండండి! అన్నాడు భార్గవ్.

సుమిత్ర మొహం కాలిన పెనంలా అయిపోయింది. ఏమిటీ మా నగలు మేం తీసుకోవడానికి ఇంకెవరి అనుమతో తీసుకోవాలా? తేరుకున్న సుమిత్ర కోపంగా అంది. మామూలుగా అయితే అవసరం లేదమ్మా! కానీ అవి మామూలు నగలు కావు. కావేరీ వాళ్లమ్మ గారి వంశపారంపర్యంగా వస్తున్న అతి విలువైన నగలు! అలాంటి జప్యారీని మామూలు లాకర్లలో వుంచుతారా? ఉంచకపోవచ్చు. అవి తీసుకోవడానికి మాకభ్యంతరం ఏమిటి? అలా అనిసార్ విల్లులో రాసిన సంగతి మీకు తెలియదా? వాటన్నింటికి సంబంధించిన లిస్ట్ తయారు చేయించి ఆ లిస్ట్ ఒరిజినల్స్ కూడా ఓ లాకర్లో భద్రపరిచి వున్నాయి. ఆ లాకర్ తియ్యాలంటే, నాతో సహా మరో ఇద్దరు అనీ సార్ నియమించిన వారే వుండాలి. దాన్ని గానీ, ఆ లాకర్లని గానీ ఓపన్ చేసే హక్కు కావేరీక్కూడా లేదు..! ఆమె మేజరయ్యాక అన్ని హక్కులూ ఆమెకే చెందుతాయి. ఓపిగ్గా చెప్పాడు భార్గవ్. సుమిత్ర మొహం వెలవెలపోయింది.

(సశేషం)

అధికారుల అద్దె కార్ల వ్యాపారం

జిల్లాలో వివిధ శాఖల ఉన్నతాధికారులు స్వంత వాహనాలనే తమ శాఖకు అద్దె వాహనాలుగా ఉపయోగిస్తున్నారు. ఉన్నతాధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు జిల్లాలో పర్యటించాల్సి వుంటుంది. దీంతో ప్రభుత్వం అద్దె వాహనాలు సమకూర్చుకునేందుకు అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం వుత్తర్వులు ఆసరాగా చేసుకున్న కొన్ని శాఖల అధికారులు స్వంత వాహనాలు, సమీప బంధువులకు చెందిన వాహనాలను అద్దె వాహనాలుగా సమకూర్చుకున్నారు.

జిల్లాలో పర్యటించకుండానే స్వంత పనులకు వాహనాలను ఉపయోగించుకుంటూ ప్రభుత్వ ఖజానా నుంచి వేలాది రూపాయలు ప్రతినెలా డ్రా చేసుకుంటున్నారు. బిసి సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్ రాజు, ఐటిడిఎ పివో రామచంద్ర, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మురళిమోహన్‌రావు, ఇందుకూరుపేట ఐసిడిఎస్ సిడిపివో పద్మావతిలు అందరు కూడా కుటుంబ సభ్యుల పేరు మీద వాహనాలు కొనుగోలు చేసి, అద్దె వాహనాలుగా ఉపయోగిస్తున్నారు.

నెలకు 2500 కిలోమీటర్ల దూరం అద్దె వాహనాలు తిరగాల్సి వుంది. ఇందుకు ప్రభుత్వం 13వేల రూపాయలు అద్దె చెల్లిస్తున్నది. ఎసి కార్లకు 18వేలు ఇస్తున్నారు. స్వంత

తమ శాఖల నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించను స్వంత వాహనాల్లో వెళ్తూ అవి అద్దె వాహనాలని వేలాది రూపాయల బిల్లులు పలువురు అధికారులు డ్రా చేసుకొంటున్నారు.

వాహనాలు, బంధువుల వాహనాలు ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించడం ప్రభుత్వం నేరంగా పరిగణిస్తుంది. అద్దె వాహనం అవసరం అనుకుంటే సంబంధిత వాహన యజమానుల నుంచి ముందుగా కొటేషన్లు ఆహ్వానించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్కువ కొటేషన్ దాఖలు చేసిన వారి వాహనం అద్దెకు తీసుకోవాల్సి వుంటుంది.

ప్రైశాఖల అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా స్వంత నిర్ణయాలు తీసుకుని అద్దె వాహనాలు వాడుకుంటున్నారు. ఐటిడిఎ పివో రామచంద్ర గతంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో కూడా ప్రస్తుతం వినియోగిస్తున్న ఇండికా కారునే అద్దెకు తీసుకున్నట్లు రికార్డులలో నమోదు చేసి వుంది.

బిసి సంక్షేమ శాఖాధికారి చంద్ర శేఖర్‌రాజు అంబాసిడర్ కారు ఈయన బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి వుంది. నెలలో వారం రోజులు కూడా హాస్టళ్ల మొఖం కూడా చూడని అధికారి ప్రతినెలా ప్రభుత్వ నిధులు డ్రా చేసుకుంటున్నారు.

ఇందుకూరుపేట ఐసిడిఎస్ పివో పద్మావతి అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి నెల తనిఖీ చేయాల్సి వుంది. ఈ అధికారిణి నెల్లూరు బాలాజీనగర్‌లో నివాసం వుంటూ అద్దెకు తీసుకున్న అంబాసిడర్



ఐటిడిపి పిఓ అద్దె వాహనంగా వినియోగిస్తున్న స్వంత వాహనం.

కారులో రోజు మార్చి రోజు నెల్లూరు - ఇందుకూరుపేటకు వెళ్లి వస్తుంటారే తప్ప అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించేందుకు వెళ్లడం లేదు. ఈమె వుపయోగిస్తున్న కారు సమీప బంధువులకు చెందినది. ఈ అధికారిణికి అసలు వాహనం అవసరం లేదన్న సంగతి జిల్లా వున్నతాధికారులు గుర్తించక పోవడం శోచనీయం.

జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మురళీమోహన్‌రావు వినియో

తొరవ 14వ పేజీలో

బుచ్చిలో మళ్లీ సింగిల్ నెంబర్లాట

బుచ్చిలో మళ్లీ సింగిల్ నెంబర్లాట జోరుందుకొంది. గతంలో పోలీసులు సింగిల్ నెంబర్లాట ఆడేవారిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంతో కొద్దిరోజులు సింగిల్ నెంబర్లాట జరగలేదు. ఇటీవల కాలంలో బుచ్చి రెడ్డిపాళెం చిన్నబస్టాండు, గిరిజాహాల్ సెంటర్, బుచ్చి - చెన్నూరు రోడ్డు, శాంతినగర్ రోడ్డు, జొన్నవాడ రోడ్డు సెంటర్‌లలో రోజుకు లక్ష రూపాయల మేర బుకింగ్ జరుగుతుంది. సింగిల్ నెంబర్లాటలో చేయి తిరిగిన పాతకాపు జోరుగా బుకింగ్ చేయిస్తుండడంతో వీరాబిక్కి జనం కూలీనాలీ చేసి సంపాదించిన డబ్బంతా సింగిల్ నెంబర్లాటలో పెట్టి కుటుంబాలు గుల్ల చేసుకొంటున్నారు. తోపుడు బళ్ల వద్ద, బడ్డీ కొట్లలో ఈ నెంబర్లాట గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్నది. ఇటీవల

రోజుకు లక్ష రూపాయల మేర సింగిల్ నెంబర్లాట జరుగుతుండడంతో కుటుంబాలు కుప్పకూలుతున్నాయి.

జరిగిన జిల్లా నేర సమీక్షా సమావేశంలోనూ జిల్లా ఎస్పీ లక్ష్మీరెడ్డి బుచ్చిలో జరిగే సింగిల్ నెంబర్లాట గురించి చర్చించడం అక్కడ పరిస్థితికి నిదర్శనం. తక్షణం పోలీస్ వున్నతాధికారులు జోక్యం చేసుకొని నెంబర్లాటను అరికట్టాల్సి వుంది.

పునరావాసంపై ఆందోళన

వ్యవసాయం, చేపలవేటతో జీవనం సాగిస్తున్న ముత్తుకూరు మండలంలోని మత్స్యకారులు కృష్ణపట్నం థర్మల్‌కేంద్రం, పోర్టుసిటీ అభివృద్ధి కోసం ఇళ్లను, పొలాలను వదలి దూరంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు భూములను స్వాధీనం చేసుకొంటున్నారు తప్పితే, పునరా

తొరవ 14వ పేజీలో

మండల సమావేశం దూషణలకేనా?

ముత్తుకూరు మండలంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సమావేశం వ్యక్తిగత దూషణలు, విమర్శించుకోవడం తప్ప ప్రజా సమస్యలను గురించి పట్టించుకోవడం లేదు. ప్రజలు తమపై వుంచిన నమ్మకాన్ని గాలికి వదిలి స్థాయిని మరిచి వీధిరౌడీల్లా ఒకరిపై ఒకరు గొడవలకు దిగుతూ సమావేశాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడు బండెల వెంకట సుబ్బయ్య తన గురువు మెట్ట చంద్రశేఖర్‌రెడ్డి మెప్పు పొందడం కోసం ఒంటికాలిపై సమావేశంలో విరుచుకపడుతుండడం పలు విమర్శలకు దారితీస్తుంది. మే ఒకటో తేదీన జరిగిన సమావేశంలోనూ ఇదే తంతు కొనసాగింది. ప్రజా ప్రతినిధులుగా వీరిశైలి చూసి ప్రజలు ఈసడించుకొంటున్నారు. ఇకనైనా వీరు తమ పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యలపై స్పందించాల్సి వుంది.

అనాథైన బుచ్చి ఆస్పత్రి

అంగట్లో అన్నీ వున్నా అల్లుడి

ముత్తుకూరు మండల సమావేశంలో ప్రజా సమస్యలను గాలికొదిలేసి దూషణలకే పరిమితి మీరుతున్నారు.

నోట్లో శని అన్న చందంగా తయారైంది బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితి. పేదలకు వైద్యం అందించాలన్న సదాశయంతో ఏర్పాటైన ఈ ఆస్పత్రి వైద్యుల ప్రయివేటు ప్రాక్టీస్ పుణ్యమా అని అనాథలా తయారైంది. జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో పేదలకు వైద్యసేవలు విస్తృత పరచాలన్న వుద్దేశంతో బుచ్చి ప్రభుత్వ వైద్యశాలను ముప్పయ్ పడకల ఆస్పత్రిగా మార్చారు. ఆస్పత్రి స్థాయి పెరగడంతో పాటు వైద్య సిబ్బంది పెరిగినా ఆస్పత్రి తీరు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుంది. డిప్యూటీ సివిల్ సర్జన్‌తో పాటు ఇద్దరు పురుష డాక్టర్లు, ఇద్దరు మహిళా డాక్టర్లు, డెబ్భయ్ మంది వైద్యసిబ్బంది ఇక్కడ పని చేస్తున్నారు. అయితే ఆస్పత్రిలో వురుదు పోసుకోవాలని వచ్చేవారు అవస్థలు పడుతున్నారు. గైనకాలజిస్టు జయమ్మ వున్నా ఆమె గిరిజా హాస్ సెంటర్‌లో సొంతంగా ప్రయివేటు ప్రాక్టీసు పెట్టు

తొరవ 14వ పేజీలో

ప్రథమ వర్ధంతి



మంచికి మారుపేరుగా నిలచి
అందరికీ ఆప్యాయతను రెట్టింపు చేసిన నేర్పరితనం
మా అభివృద్ధికి కారకులైన

కీ॥శే॥ చిట్టమూరు దశరథరామిరెడ్డి గారు

Ex.ప్రధాన కార్యదర్శి, జిల్లా V.A.O's అసోసియేషన్

పరమపదించి 19.05.2007తేది నాటికి సంవత్సరం నిండుతుంది.
ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరించుకొంటూ
వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ప్రథమ వర్ధంతి

19.05.2007 శనివారం ఉదయం 8 గంటలకు నెల్లూరు దర్గామిట్ట
గాయత్రినగర్‌లోని మా స్వగృహము నందు జరుగును.

అశ్రునయనాలతో...

భార్య: చిట్టమూరు సరసమ్మ

కుమారులు - కోడళ్లు

చిట్టమూరు నరసారెడ్డి - స్వర్గీయ సుజన
చిట్టమూరు శ్రీనివాసులురెడ్డి - మృదుల

మనుమలు - మనుమరాండ్రు

శ్రీహర్ష, విష్ణు, మోహిత్, రోషిణి

ఫోన్: 0861 - 2329848, సెల్: 98858 70125

ప్రథమ వర్ధంతి సందర్భంగా కీ॥శే॥ చిట్టమూరు దశరథరామిరెడ్డి గారి
జ్ఞాపకార్థం 19.05.2007 శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నెల్లూరు
గాంధీనగర్‌లోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరం నందు అన్నదానం జరుగును.








కంచి పట్టు చీరలకు కేరాఫ్ అడ్రస్ రాయవరపు శంకరయ్య అండ్ సన్స్!

కంచి పట్టు చీరలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ గత 75 ఏళ్ల నుంచి నెల్లూరు మహిళా లోకానికి మంచి మంచి చీరలను అందిస్తూ వుంది రాయవరపు శంకరయ్య అండ్ సన్స్ షాపు. మారుతున్న కాలానికి తగినట్లుగా ఎప్పటికప్పుడు నూతన మోడల్స్‌ను, వినూత్న డిజైన్లతో రూపొందించే చీరలను తెచ్చి అమ్మకాలను సాగిస్తూ మహిళల మనసు దోచుకొంటూ వుంది. చీరల్లో అన్నిరకాల మోడల్స్, పేరొందిన కంపెనీల చీరలు, డిజైనర్ శారీస్‌ను అందుబాటులో వుంచుతూ రాయవరపు శంకరయ్య అండ్ సన్స్ నిర్వాహకులు వ్యాపారం చేస్తున్నారనాలి. ముఖ్యంగా కంచి పట్టు చీరలకు రాయవరపు షాపు ఎంతో ప్రసిద్ధి. ఎన్నో కొత్తకొత్త కంపెనీల చీరలు, కాటన్, శిల్క్ చీరలు ఆకర్షణీయంగా వుంటున్నా మహిళలు ఎక్కువగా కంచి పట్టు చీరలనే కొనేందుకు మొగ్గు చూపుతున్నారు. అందులోనూ పెళ్లిళ్ల సీజన్‌లో పెళ్లికూతుళ్లు ధరించేందుకు పట్టు చీరల్లో ఎన్నెన్నో వెరైటీలు రాయవరపు శంకరయ్య అండ్ సన్స్‌లో దొరుకుతున్నాయి. ఏ పట్టు చీర చూసినా ఒకదాన్ని మించి మరొకటి మగువల మనసు దోస్తూ వేటికవే పోటీ పడుతున్నాయి. మామూలు పట్టుచీరలతో పాటు, డిజైనర్ పట్టుచీరలకు ఇవ్వు వేల రూపాయల వరకు ఇక్కడ దొరుకుతున్నాయి. పట్టుచీరలతో పాటు గద్వాల్, పోచంపల్లి, వెంకటగిరి చీరలు, కాటన్ చీరలు, మైసూర్ శిల్క్ మైసూర్ క్రేప్ చీరలు ఎన్నెన్నో రకాలు దొరుకుతున్నాయి. కంచి పట్టు చీరలకు కట్టుకొనే వారంతా పట్టు చీరలపై డిజైన్ చేసిన చీరలనే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. కుందన్ వర్క్, జార్జట్ వర్క్, మగ్గం వర్క్ చేసిన పట్టు చీరలు యువతులను విశేషంగా ఆకట్టుకొంటున్నాయి. ఈ పట్టు చీరలు 1500 నుంచి ఇరవై వేల రూపాయల వరకు ఇక్కడ దొరుకుతున్నాయి. ఏ పట్టు చీర చూసినా ఒకదాన్ని మించి మరొకటి మగువల మనసు దోస్తూ వేటికవే పోటీ పడుతున్నాయి. మామూలు పట్టుచీరలతో పాటు, డిజైనర్ పట్టుచీరలకు ఇవ్వు వేల రూపాయల వరకు ఇక్కడ దొరుకుతున్నాయి. పట్టుచీరలతో పాటు గద్వాల్, పోచంపల్లి, వెంకటగిరి చీరలు, కాటన్ చీరలు, మైసూర్ శిల్క్ మైసూర్ క్రేప్ చీరలు ఎన్నెన్నో రకాలు వున్నాయి. ఎప్పటికప్పుడు మహిళలు కోరుకొనే విధంగా, వారి మనసులకు నచ్చేవిధంగా వినూత్న మోడల్స్‌ను తమ షాపులో అందుబాటులో వుంచుతున్నామని రాయవరపు శంకరయ్య అండ్ సన్స్ నిర్వాహకులు కళ్యాణ చక్రవర్తి, బాలగోపాల్‌లు చెప్పారు.

పిజ్జా కార్నర్ కళకళ

ఎప్పటికప్పుడు కొత్త రుచులను ఆస్వాదించడం నెల్లూరీయులకు అలవాటే. నెల్లూరు చేపల పులుసైనా, చైనా వంటకాలైనా, చికెన్ పకోడా, హాట్‌పుడ్స్ ఇలా చెప్పుకొంటూ పోతే కొంగొత్త వంటకాలను ఎప్పటికప్పుడు ఇష్టంగా నెల్లూరీయులు తింటూనే వుంటారు. సెలవు రోజుల్లో, సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో తమకిష్టమైన ఆహారాన్ని రుచి చూసేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. నెల్లూరు ప్రజలకు అలాంటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ కొత్త రుచులను అందిస్తూ వుంది



మాగుంట లేఅవుట్‌లో వెలసిన అమిగోస్ పిజ్జారియా. ఇటీవల కాలంలో యువత ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలంటే మొహం మొత్తి ఎక్కువగా పిజ్జాలు, బర్గర్‌లు, కట్‌లెట్‌లు, ఇతర బేకరీ ఫుడ్‌ను తినేందుకు ఇష్టపడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన



పిజ్జాలు, బర్గర్‌లను అందిస్తోంది అమిగోస్ పిజ్జారియా. ఈ పిజ్జాల్లో వెజిటేరియన్, నాన్‌వెజిటేరియన్ పిజ్జాలు రెండురకాలు దొరుకుతున్నాయి. ఉల్లిపాయలు, పాలు, మైదాపిండి కలిపి చేసే ఛీజ్ పిజ్జాలు, టమోటా, ఎర్రగడ్డలు, పచ్చిమిర్చి, ఛీజ్‌తో చేసే స్పైసీ ఇండియన్ పిజ్జాలు, వెజ్ లవర్స్, పుట్టగొడుగులు, కాప్సికమ్, టమోటా, ఎర్రగడ్డలు, బేబీ కారెట్‌తో చేసే వెజ్ సుప్రీం పిజ్జాలంటే పిజ్జాలన్నింటిలో ఎంతో డిమాండ్. పనీర్, ఛీజ్‌లను ఉపయోగించి చేసే స్పైసీ కార్నర్ పిజ్జాలు బాగా అమ్ముడవుతుంటాయి. నాన్‌వెజ్‌కు సంబంధించి చికెన్ టిక్కా ఛీజ్, ఎర్రగడ్డలతో చేసే హవాయ్ చికెన్ పిజ్జా, పుట్టగొడుగులు, చికెన్, మిర్చి, ఛీజ్‌తో తయారయ్యే చికెన్ స్పైసీ పిజ్జా, చికెన్ సుప్రీం, చెట్టినాడు, రెడ్‌చిల్లీ, ఛీజ్, ఉల్లిపాయలతో చేసే చికెన్ చెట్టి నాడు పిజ్జాకు ఎంతో డిమాండ్. వీటితో పాటు వెజ్ బర్గర్‌లు, ఛీజ్ బర్గర్‌లు, చికెన్ బర్గర్‌లు, వెజ్ హాట్‌డాగ్స్, చికెన్ హాట్ డాగ్స్ ఇలా పిజ్జాలు, బర్గర్‌లలో ఎన్నెన్నో రకాలు అమిగోస్ పిజ్జారియాలో అందుబాటులో వున్నట్లు నిర్వాహకులు నవీన్‌కుమార్‌రెడ్డి చెప్పారు. పిజ్జాలతో పాటు పావ్‌బాజీ, కట్‌లెట్, ఆలూ సమోసా, జోడ్‌పూరి, ఆలూ టిక్కాలు వున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడి వేడి ఛీజ్ పిజ్జాలు, బర్గర్‌లను తినాలనుకొనేవారు అమిగోస్ పిజ్జారియాను సందర్శించవచ్చు.



వేసవి తాపం తీర్చే జ్యూస్‌లు

భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో ఎండ వేడిమి తట్టుకోలేక జనం అల్లాడి పోతున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రత పెరిగిపోతుండడంతో ఎవరి స్థాయికి తగ్గట్టు వారు ఎసిలు, కూలర్లు, ఫ్యాన్ల ముందు సేద తీరుతున్నారు. మరోవైపు దాహంతో గొంతు ఎండిపోతున్నది. దాహాన్ని తీర్చుకొనేందుకు శీతల పానీయాలు, ఫ్రూట్ జ్యూస్‌లు, మజ్జిగలను తాగేందుకు, ఐస్‌క్రీములను తినేందుకు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. దీంతో నెల్లూరులోని కూల్‌డ్రింక్స్, ఫ్రూట్ జ్యూస్ సెంటర్లు జనంతో కిటకిటలాడుతున్నాయి. కూల్‌డ్రింక్స్ షాపుల నిర్వాహకులు జ్యూస్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని వుంటే చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై కుండలో మజ్జిగను అమ్ముతున్నారు. బండ్లపై ఐస్‌తో కలిపి అమ్మే మసాలా మజ్జిగకు మంచి డిమాండ్ వుంది. బత్తాయి, క్యారెట్, సపోట, ఆపిల్ పండ్ల రసాలతో పాటు, మజ్జిగను తాగేవారి సంఖ్య ఎక్కువవడంతో వేసవి కాలంలో వీటిని అమ్మేందుకు వ్యాపారులు ముందుకు వస్తున్నారు. పండ్ల రసాలకు ఏదాది పొడవునా గిరాకీ వున్నా ఆరోగ్యానికి మంచిదని చెప్పే మజ్జిగకు మాత్రం ఈ ఎండాకాలంలో ఎక్కువగా అమ్మకాలు సాగుతున్నాయి. అలాగే గ్రామాల్లో విరివిగా లభించే తాటి ముంజలకు నెల్లూరులో








గిరాకీ వుంది. తాటిముంజలు తినడం వల్ల చల్లగా వుంటుందన్న అభిప్రాయంతో పలువురు వీటిని తింటుండడంతో గ్రామాల నుంచి తాటి ముంజలను తీసుకొని వచ్చి నెల్లూరులోని పలు సెంటర్లలో అమ్మకాలు సాగిస్తున్నారు.

కమ్మని కండుగగా కోడూరు వారి పెండ్లి సందడి



కళ్యాణం... కమనీయమన్నారు పెద్దలు. జీవితంలో అత్యద్భుత అనందకరమైన సన్నివేశాలకు సజీవ సాక్ష్యం పెళ్లి. జీవితంలో అపురూప పర్వం పెళ్లి. పెళ్లి మాట వినగానే వధూవరుల మనసులలో మధురోహలు మొగ్గలు తొడుగుతాయి. మనసుకు నచ్చిన మనిషి జీవితంలో ప్రవేశించే శుభఘడియల సంగమం పెళ్లి. ఇది కలకాలం అందరికీ గుర్తుండి పోయేటట్లు చేసుకోవడం వుత్తమం.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లాలోని పిన్నలు, పెద్దలు, యావత్ జిల్లా యంత్రాంగానికి తెలిసిన వ్యక్తి, తలలో నాలుకలా మెలిగిన వ్యక్తి, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారికి కుడిభుజంగా గుర్తింపు తెచ్చుకొన్న శ్రీకోడూరు కమలాకర్‌రెడ్డిని ఎవరికీ పరిచయం చేయనక్కరలేదను కొంటాం. కమలాకర్‌రెడ్డి గారి కుమార్తె సుగుణరాశి, సౌందర్యలహరి, విద్యా వినయ సంపన్నురాలు, సౌభాగ్యవతి సింధూర (ఇంజనీర్) వివాహం, కోవూరు వాస్తవ్యులు శ్రీ పుచ్చలపల్లి మోహన్‌రెడ్డి, శోభమ్మల కుమారుడు స్ఫురద్రూపి, బెంగుళూరు విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, చిరంజీవి వెంకట్‌కుమార్‌రెడ్డితో మే 6తేది నెల్లూరు రామ్మూర్తినగర్‌లోని గుడిగుంటల బాలవీరయ్య కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. నెల్లూరీయులు చాలామంది గుడిగుంటల బాలవీరయ్య కళ్యాణ మండపాన్ని చూసి వుండరు గాని ఈ మండపం అత్యద్భుతంగా వుంటుంది. దీనికి జిగేల్‌మనిపించే రంగురంగుల బంజారా విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఊటీ, కోయంబత్తూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అలంకరించడంతో కళ్యాణ వేదికను చూడను రెండు కళ్లు చాలలేదనాలి. కమలాకర్‌రెడ్డి జనం మనిషి కావడంతో కళ్యాణ మండపం జనసంద్రమయ్యింది. సర్వేపల్లి నియోజక వర్గంలోని జనమంతా కళ్యాణ మండపం దగ్గరే వున్నట్లు అనుభూతి కల్గింది. జిల్లా తెలుగుదేశం పార్టీ అడహక్ కమిటీ కన్వీనర్ సర్వశ్రీ సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, నెల్లూరీయులు గర్వించతగ్గ కాంట్రాక్టర్, వదాన్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ ఉక్కాల రాజేశ్వరమ్మ, మాజీ జడ్పీ ఛేర్మన్ దేగా నారసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, పాల డైరీ ఛేర్మన్ గోపాలకృష్ణయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ అగ్రనాయకులు వైటి నాయుడు, బీద రవిచంద్ర, శ్రీమతి తాళ్లపాక అనూరాధ, రైతు నాయకులు బెజవాడ ఓబుల్‌రెడ్డి, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లసిరి గోపాలరెడ్డి వంటి ప్రముఖులంతా తరలివచ్చి వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించారు.











అంగరంగ వైభవంగా జరిగిన ఈ కళ్యాణోత్సవంలో నాలుగువేల మందికి ఏ మాత్రం లోటులేని విధంగా ఏర్పాటు చేసిన షడ్రసోపేతమైన విందు పలువురి మనసులు దోచేసిందనాలి.

సింధూర, వెంకట్‌కుమార్‌రెడ్డిల పెళ్లికి వచ్చిన వారి మనసులు ఆహ్లాదకరమైన ఆలోచనలతో నిండిపోయాయి. ఇటువంటి ఆలోచనలే ఈ కొత్త దంపతుల జీవితాన్ని సుఖమయం, ఆనందమయం, తేజోమయం చేస్తాయి.

సన్నజాజి పువ్వులు, చందమామ కాంతులు, చిన్నారి పాపల నవ్వులతో
సింధూర, వెంకట్‌కుమార్‌రెడ్డిల కొత్త కాపురం ఆనంద శిఖరాలు చేరాలని
మనసారా కోరుకొంటున్నాం.

వారఫలాలు

తేది 12-5-2007 నుంచి 18-5-2007 వరకు రవి మేష, వృషభంలో; శుక్రుడు మిథునంలో; బుధుడు మీనంలో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; రాహువు కుంభంలో; కేతువు సింహంలో; కుంభ, మీన, మేష, వృషభ రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

12తేది హనుమజ్జయంతి. 11, 14 తేదీల్లో మిథునలగ్నం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు శుభముహూర్తాలున్నాయి.

మే తిథులు

వైశాఖ బహుళ

12	శని	దశమి	సా.5.24గం.ల	వ
13	ఆది	ఏకాదశి	మ.2.40గం.ల	వ
14	సోమ	ద్వాదశి	ఉ.11.30గం.ల	వ
15	మంగళ	త్రయోదశి	ఉ.8.01గం.ల	వ
		చతుర్థశి	తె.4.24.గం.ల	వ
16	బుధ	అమావాస్య	రా.12.48గం.ల	వ

అధిక జ్యేష్ఠ శుద్ధ

17	గురు	పాడ్యమి	రా.9.23గం.ల	వ
18	శుక్ర	విదియ	సా.6.22గం.ల	వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

చీర్షకాలిక రోగులు వైద్యసలహాలు జాగ్రత్తగా పాటించాలి. బంధువులతో ఆచితూచి ప్రవర్తించాలి. రుణ లాభావకాశాలున్నాయి. మిత్రుల మూలంగా ధనప్రాప్తి. వ్యాపారంలో జాగ్రత్త అవసరం. ఊహించిన రీతిలో లాభాలుండవు. దూర ప్రయాణాలుంటాయి. వృత్తిలోని వారికి నిరాశ వుంటుంది. స్థిమ్యులేషన్ లాభిస్తుంది. ఉద్యోగులకు, విద్యార్థులకు బాగుంటుంది. స్త్రీలకు మానసిక ఆందోళన వుంటుంది.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

దీర్షకాలిక రోగులు జాగ్రత్తగా వుండాలి. జ్వర బాధ వుంటుంది. ధనాదాయం బాగుంటుంది. రుణప్రాప్తి అవకాశాలుంటాయి. వ్యాపారులు జాగ్రత్తగా వుండాలి. మానసిక అశాంతి వుంటుంది. వృత్తిలోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు రావలసిన బాకీలు వసూలవుతాయి. ప్రమోషన్ అవకాశాలున్నాయి. రాజకీయులకు బాగుంటుంది. ఉద్యోగులకు, విద్యార్థులకు బాగుంటుంది. గృహిణులకు మానసిక అశాంతి.



మిథునం
(మృగశీర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

జ్వరం, తలనొప్పి, గాయాలు తగిలే అవకాశాలున్నాయి. శారీరకంగా చిన్న చిన్న ఇబ్బందులుంటాయి. ధన విషయంలో మిశ్రమ ఫలితాలుంటాయి. స్థిమ్యులేషన్ తోలికి పోవద్దు. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు బాగుంటాయి. వ్యర్థమైన ఖర్చులుంటాయి. భాగస్వాములతో జాగ్రత్తగా వుండాలి. రుణదాతల ఒత్తిడి వుంటుంది. వివిధ వృత్తుల్లోని వారు జాగ్రత్తగా వుండాలి. ఉద్యోగులకు, విద్యార్థులకు బాగుంటుంది.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

వాతపు జబ్బులు, కంటినొప్పి వుంటుంది. కుటుంబ పరిస్థితులు సాధారణం. ధన విషయంలో లోపం వుండదు. ప్రయాణాల మూలంగా కొంత ఖర్చు వుంటుంది. పిల్లలకు బాగుంటుంది. విద్యార్థులకు యోగకాలం. ఇనుము, ఫర్నిచర్, సిమెంటు వ్యాపారులకు బాగుంటుంది. వృత్తిలోని వారికి శ్రమాధిక్యత వుంటుంది. ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్స్ వుంటాయి. గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

పాదాలకు, పొత్తి కడుపుకు సంబంధించిన అనారోగ్య బాధలుంటాయి. ధనాదాయ విషయంలో లోపం వుంటుంది. వారాంతంలో అనుకొన్నవి సాధిస్తారు. కుటుంబ సభ్యుల మధ్య సహకారం వుంటుంది. వ్యాపారులకు, వృత్తిలోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు ఇబ్బందులుండవు. ఉద్యోగినులకు తలచిన రీతిలో మార్పుచేర్పులుంటాయి. గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

స్వల్ప గాయాలుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన లోపం. ధనాదాయం చక్కగా వుంటుంది. భార్యాభర్తల సంబంధం కొరవడుతుంది. వ్యాపారులు ఆకస్మిక ధనలాభంతో తృప్తి చెందుతారు. వృత్తిలోని వారికి బాగుంటుంది. రాజకీయులకు బాగుండదు. ఉద్యోగులకు అధికారులతో గొడవలుంటాయి. గృహిణులకు చిన్న చిన్న సమస్యలుంటాయి. విద్యార్థులకు బాగుంటుంది.



తుల
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ1,2,3 పా.)

మానవ సంబంధాలు బాగుంటాయి. భార్యాభర్తల సంబంధం కొంత అసౌకర్యంగా వుంటుంది. కుటుంబ సభ్యుల మధ్య కలతలుంటాయి. ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కల్గిస్తాయి. ధనాదాయం అంతంత మాత్రమే. దూర ప్రయాణాలు వ్యర్థమవుతాయి. వ్యాపారులకు చక్కనికాలం. కమ్యూనికేషన్, చలనచిత్ర, ఏవియేషన్ రంగాల్లోని వారికి ఆదాయాలుంటాయి. ఉద్యోగులకు, గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

రుణ రోగ బాధల తీవ్రత వుంటుంది. దీర్ఘకాలిక వ్యాధుల బాధ వుంటుంది. భర్తమూలక ఆనందం దక్కగా వుంటుంది. కుటుంబ సభ్యుల ఆదరం చక్కగా వుంటుంది. ధనాదాయం బాగుండడంతో పాటు ప్రయాణాల మూలంగా ఖర్చులుంటాయి. వ్యాపారులకు లాభాలుంటాయి. మందులు, బంగారు, చిత్ర విచిత్రమ రంగాల్లోని వారు లాభపడతారు. వృత్తిలోని వారికి, ఉద్యోగులకు, గృహిణులకు బాగుంటుంది.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆరోగ్య పరంగా ఇబ్బందులుండవు. వాహనాలు జాగ్రత్తగా నడపాలి. దూర ప్రయాణాలు వద్దు. కళత్ర సుఖం వుంటుంది. ధనాదాయం బాగుంటుంది. కుటుంబ సభ్యుల సహకారం బాగుంటుంది. వ్యాపారులకు వినియోగదారులతో సత్సంబంధాలుంటాయి. వ్యాపారులు, రాజకీయులకు అనవసరపు చిక్కులుంటాయి. ఉద్యోగులు తోటి వారితో జాగ్రత్తగా వుండాలి. గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఛాతీ, గొంతు, నోరు వీటికి సంబంధించిన అనారోగ్యం వుంటుంది. మూత్రకోశ వ్యాధుల బాధ వుంటుంది. సోదరుల అభివృద్ధి బాగుంటుంది. కుటుంబంలో వివాహ శుభకార్యాల ప్రస్తావన ఫలిస్తుంది. ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలుండవు. ధనాదాయం చక్కగా వుంటుంది. వృత్తిలోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు తోటి వారితో గొడవలుంటాయి. గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ధనాదాయం కుంటుపడుతుంది. సంతాన మూలక బాధలుంటాయి. ఇరుగు పొరుగు వారితో మనస్తాపాలుంటాయి. వృత్తిలో మార్పు, ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్స్ ఫలిస్తాయి. సోదరుల మూలంగా సాయం లభిస్తుంది. రుణాల ఒత్తిడి వుంటుంది. వ్యాపారులకు లాభాలుంటాయి. లోహాలు, సిమెంటు వ్యాపారులకు బాగుంటుంది. వృత్తిలోని వారు, రాజకీయులు, గృహిణులకు బాగుండదు. ఉద్యోగులకు, విద్యార్థులకు బాగుంటుంది.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

నోటిపూత, జ్వరం, బి.పి. వల్ల బాధలుంటాయి. ఊహించిన దానికంటే ఎక్కువ ధనాదాయం వుంటుంది. సౌకర్యాలు పెరుగుతాయి. సోదరుల సాయం వుంటుంది. కుటుంబ సౌఖ్యం చక్కగా వుంటుంది. కళత్ర సంబంధం బాగుంటుంది. జల, జల చర, బంగారు, మెడిసిన్ సంబంధిత వ్యాపారులకు లాభాలుంటాయి. వైద్య, విద్య, రాజకీయ రంగాల్లోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు, విద్యార్థులకు, గృహిణులకు బాగుంటుంది.

అవాస్తు స్థలాల జాతర అహంకారానికి పాతర!

ఆర్.సురేష్‌రావు కావలి

* పుట్టిన తేది, జాతకం, ఇంటి ప్లాను పంపిస్తున్నాను. వాస్తు నాపై ఏ ప్రభావాలూ చూపలేక పోయింది?

జాగ్రత్తగా పరిశీలించాను. మే 18వ తేదీకి మీకు శుక్ర మహర్దశ ముగుస్తుంది. అందువల్లే మీకు పెడబుద్ధులు పుట్టి ఆగ్నేయం, వాయువ్యం పెరిగిన స్థలాలు చాలా కొన్నారు. ఇకపై చూద్దాం మీ జాతకం ఎలా వుంటుందో?

జి.అంజమ్మ తడ

* పిల్ల రాకడ అన్నారు. అన్నీ సమస్యలే. ప్లాను పంపిస్తున్నాను?

కోడలు అడుగు పెట్టిన వేళా విశేషం. ఆమె జాతకం అన్నీ బాగున్నాయి. ఆమె అశ్వినీ నక్షత్ర మహర్జాతకురాలు. ఉన్న దరిద్రమంతా మీ ఇంటి ప్లానులోనే వుంది. ఆ దోషాలు సరిచేసుకొని, ఆమెను జాగ్రత్తగా చూసుకోండి. లేకుంటే చివరికి నిలువ నీడ కూడా దక్కదు.

ఎ.భూపాలయ్య హైదరాబాద్

* పిల్లి కన్నురాయి పెట్టుకుంటే స్త్రీలు కృష్ణుడి చుట్టూ తిరిగినట్లు తిరుగుతారట కదా?

నాకు తెలిసి ఆ రత్నానికి అంత శక్తి లేదు గానీ మీరు అనవసర భ్రమల్లో తేలియాడకండి. స్త్రీలు చాకిరేవు పెట్టినా పెట్టవచ్చు.

పి.సుబ్బరామయ్య గూడూరు

* ఉత్తరం వైపు వీధి వున్నది. ప్లాను పంపిస్తున్నాను కొనమంటారా?

మీ స్థలానికి ఉత్తర వాయువ్యం వీధిపోటు తగులుతూ వుంది. అందుచేత ఆ స్థలాన్ని కొనక పోవడమే మంచిది.

డా॥సాయిప్రతాప్ చిత్తూరు

* నైరుతి గుంటలు ఎందువల్ల అనారోగ్య మృత్యుమార్గాలవుతాయి?

దక్షిణ గాలి ప్రవాహానికి నైరుతి వాయువ్యం, ఆగ్నేయాల కంటే మిన్నగా వుండటం అవసరం. దక్షిణం గాలి జీవ హేతువు. తగ్గ ప్రాంతాలలో గాలి ప్రవేశం కష్టం. వాయువుల స్థావరం అయి అక్కడి వారికి అనారోగ్యం, మృత్యువు తటస్థపడే అవకాశాలెక్కువ.

డి.పరమేశ్వరశర్మ ఆత్మకూరు

* నైరుతి లెట్రిన్ ఎందువల్ల మంచిది కాదు?

నైరుతి సెప్టిక్ ట్యాంకు లెట్రిన్ల వల్ల అందులోంచి పెల్లుబికే వాయు కాలుష్యం. ఇంటిల్లపాదికీ అనారోగ్యాన్ని కల్పిస్తుంది. అందుల్లో ఆగ్నేయం వంటగదికి అది సమీప ప్రాంతం కావడం శాస్త్రీత్యా అభ్యంతరకరం.

పి.రాజారాం హైదరాబాద్

* అన్నదమ్ములం. ఇంటిని వంచుకోవాలి. ప్లాను ప్రకారం వరిష్కారం చెప్పండి?

ప్రణాళికాబద్ధంగా మీ ఇల్లు ఒకరి కోసమే కట్టబడింది. ఆ ఇల్లు మీలో ఒక్కరే తీసుకోవడం మంచిది. ఇంటిని విభజిస్తే ఏ ఒక్కరూ ఆ ఇంట్లో వుండలేరు.

ఎ.సూరన్న కడప

* వాస్తు యంత్రాలు ఎక్కడ లభిస్తాయి?

గృహ యజమాని పుట్టిన తేదీని, నక్షత్రాన్ని గణించి, ఇంటి ముఖ ద్వారాన్ని దృష్టిలో వుంచుకొని 'బీజాక్షర యంత్రం' చార్ట్ గీసి పంపితే, తిరుత్తణిలో యంత్రం తయారు చేసి పోస్టు ద్వారా పంపిస్తారు.

వై.వెంకటరమణ నెల్లూరు

* మెట్లు ఇంటి పారుని మించి పెరగవచ్చా? దోష నివారణ చెప్పండి?

నిర్మాణాలేవీ ఇంటి పారుని మించి పెరగక పోవడమే మంచిది. మెట్లు అలా పెరిగితే ఇంటి ప్రొజెక్షన్ గోడను పెంచుకోవడమొక్కటే మార్గం.

పి.శకుంతల విజయవాడ

* తూర్పు హద్దులో గది నిర్మించుకోవచ్చా? మా శ్రీమతి అనారోగ్యానికి కారణం ఏమిటి?

తూర్పు హద్దు నిర్మాణాలు మగసంతానాన్ని దెబ్బతీస్తాయి. మీ యింటి ఆగ్నేయ అవాస్తు దోషాలు స్త్రీ అనారోగ్యాలకు కారణం.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 6532337
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

జ్యోతిర్మైత్రి
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190
సంవత్సర చందా
దేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు

కవిత

హైకూ అందాలు

నడి నెత్తిపై
పడింది ఆకాశమా?
కాదు - కటౌట్ -

నా హృదయాన్ని
రంపముతో కోసింది
చెల్లని ప్రేమ -

చందమామని
ముక్కలుగ చేసింది
కొబ్బరిమట్ట -

చిలక నోట్లో
చిక్కిన జామపండు
ఓ ఫొటోగ్రాఫ్ -

కురిసే వాన
మెరుపుల మేళము
జాజ్ మ్యూజిక్ -

చిలిపి ఊహ
తలుపు తీసే శబ్దం
ఓ జ్ఞాపకము -

కళ్లతో తడి
గుండెల్లో పెనుమంట
నా ప్రేమ ఫ్లాప్ -

మరుపురాదు
మరుగుపడిపోదు
మనసుగాయం -

బొమ్మ కన్నీరు
ఎందుకు ఏడుస్తోంది?
రంగువాలికి -

చింపిరి తల
చిరిగిన బట్టలు
మోడ్రన్ ఆర్ట్ -

- జయంపు కృష్ణ

గ్రామీణ నీటి సరఫరాలో అవినీతి ఊట!

జిల్లాలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఏర్పాటు చేసిన గ్రామీణ నీటి సరఫరా కార్యాలయంలో అవినీతి, అక్రమాలు ఊపందుకుంటున్నాయి. తాగునీటి కోసం గ్రామీణ ప్రాంతాలలో బోరువెల్ వేయాలన్నా రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయాలన్నా నెల్లూరులో వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం అనుమతి ఇస్తుంది. ఈ కార్యాలయంలో పనిచేసే అటెండర్ దగ్గర నుంచి పై స్థాయి అధికారి వరకు పర్సంటేజీలు అప్పజెప్పాల్సిందే. నెల్లూరు ఆర్‌డబ్ల్యుఎస్ పరిధిలో 16 మంది ఎఇలు, ఐదుగురు డిఇలు, 15 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లు పనిచేస్తున్నారు. వీరందరు కూడా ప్రభుత్వం చెల్లించే వేతనాల కంటే మూడింతలు కాంట్రాక్టర్ల వద్ద నుంచి దండుకొంటుంటారు.

ఏదైనా గ్రామంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు కొన్ని స్కీంలను గ్రామంలోని హేబిటేషన్ కమిటీలకు, మరికొన్ని స్కీంలు కాంట్రాక్టర్‌లకు టెండర్ ద్వారా ఇస్తుంటారు. టెండర్ పాడుకొన్న వ్యక్తి వర్క్ ఆర్డర్ తీసుకునేందుకు హెచ్‌డికి 2వేలు, సీనియర్ అసిస్టెంటుకు వెయ్యి రూపాయల వంతున ముందుగా ఇవ్వాలి. వర్క్ ఆర్డర్ తీసుకున్న తర్వాత ఆయా గ్రామాల పరిధిలో బోర్ ఎక్కడ వేయాలో గుర్తించి, జియాలజిస్ట్‌కు సమాచారం ఇవ్వాలి. బోర్ వేసే ప్రాంతాన్ని జియాలజిస్ట్ పరిశీలించి ఎక్కడ బోర్ వేయాలో గుర్తించాల్సి వుంది. అనంతరం భూమిలోంచి బయటకు నీరు తీసి తాగేందుకు అనువుగా వుంటుందో లేదోనని క్షుణ్ణంగా పరిశీలించాలి. అవసరమైతే నీటి నమూనాలను లేబొరేటరీలో పరీక్షించాలి. ఇదంతా కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాలి. ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఏ సెక్షన్‌లో కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించడం లేదు. ఇఇ, ఎస్ఇలు ఇద్దరు కూడా జిల్లాకు కొత్తగా రావడంతో కింది స్థాయి సిబ్బంది పనితీరుపై దృష్టి కేంద్రీకరించలేక పోతున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాగునీరు ఎక్కడ లభ్యమవుతుంది. ఎన్ని అడుగుల లోతులో నీరు పడుతుంది. ఈ నీరు తాగేందుకు పనికి వస్తుందా లేదా అనే విషయాల నిర్ధారణ జియాలజిస్ట్ చేయాలి.

కాని ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంకే జియాలజిస్ట్ పరిమితమవుతున్నారు. బయట వ్యాపారాలు, స్వంత పనులకే అధిక సమయం వెచ్చిస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లి కూడా తాగునీటిని పరిశీలించరు జియాలజిస్ట్ రమణ.


కాంట్రాక్టర్లు ఎక్కడ బోరు వేసినా కూడా, తాగునీరు ఎలా వున్నా కూడా వెయ్యి రూపాయలు లంచం తీసుకుని అంతా సవ్యంగా జరిగాయంటూ సంతకం పెట్టేస్తుంటారు. జియాలజిస్ట్ వ్యవహారం పై విధంగా వుంటే ఎఇ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డిఇల పరిస్థితి మరోవిధంగా వుంది. గ్రామాలలో జరుగుతున్న రక్షిత మంచినీటి సరఫరా నిర్మాణ పనులు సంబంధిత ఎఇ, డిఇలు తనిఖీ చేసి పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలి. అయితే ఎఇ, డిఇలు కాంట్రాక్టర్‌ల వద్ద మామూళ్లు తీసుకుంటూ నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలిస్తున్నారు.

తాగునీటి సరఫరా పథకంలో నాసిరకం పైపులు వాడడం, గుర్తింపు లేని కంపెనీలకు చెందిన కొళాయిలను బిగించడంతో కొన్ని నెలల తర్వాత ఇవి పనికిరాకుండా పోతున్నాయి. దీంతో తాగునీరంతా వృధాగా పోవడం వల్ల ప్రజల అవసరాలు తీరకుండా పోతున్నాయి. కేవలం కాంట్రాక్టర్‌ల వద్దనే కాకుండా క్యాంపుల పేరుతో డిఇలు వేలాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. కాంట్రాక్టర్‌లు సమకూర్చిన వాహనాలలో పర్యటిస్తూ, అద్దె వాహనాలలో పర్యటించి నట్లు బిల్లులు రాసుకుంటున్నారు. అద్దె వాహనానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెలకు 13వేల రూపాయలు

కొనసాగింపు 14వ పేజీలో



అవినీతి అడ్డాగా మారిన నెల్లూరు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం



అవినీతికి పాల్పడితే చర్యలు

ఆర్.వి.కృష్ణారెడ్డి, ఇఇ, ఆర్‌డబ్ల్యుఎస్, నెల్లూరు సర్కిల్.


తాగునీటి సరఫరా పథకాల నిర్మాణ పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్‌ల నుంచి మామూళ్లు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నేను మూడు నెలల క్రితం ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇగా బాధ్యతలు చేపట్టాను. కింది స్థాయి ఎఇ, డిఇ కార్యాలయం సిబ్బంది పనితీరుపై దృష్టి సారిస్తున్నాను. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాను. మామూళ్ల కోసం పీడించిన సిబ్బంది గురించి ఎవరు కూడా ఇంతవరకు ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

మున్నా ముదనష్టంగా వున్నాడు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విజయవంతమైన చిత్రాలు తీసిన నిర్మాతగా 'దిల్' రాజుకు పేరుంది. ఆ పేరు 'మున్నా'తో మట్టి కొట్టుక పోయింది. చచ్చు, పుచ్చు కథను తీసుకొని దాన్ని 16 రీళ్లు రొటీన్‌గా సాగతీయడంతో ప్రేక్షకులు ఈ సినిమాను చూడలేరు. వాస్తవం చెప్పాలంటే ఏదో తీయాలన్న తపనతో కొత్త దర్శకుడు వంశీ పైడిపల్లి రీళ్లు చుట్టేశాడు. దీనికి తోడు చిత్రంలో సవాలక్ష లోపాలున్నాయి. ఫైట్స్‌ను ఇంగ్లీషు చిత్రాల్లో మాదిరి తీసే యత్నంలో చక్కని సాంకేతిక నిపుణతను ఉపయోగించని కారణంగా ఆకట్టుకోలేదు. నిలబడే వున్న బస్సును హీరో వీరోచితంగా ఎక్కడం వంటివి ప్రేక్షకుల కళ్లబడిపోతాయి. హారిస్ జయరాజ్ సంగీతంలో కూర్చిన పాటలు రెండింటిలో అరవ పోకడలు కనిపిస్తాయి. పాటలన్నింటినీ ఇంగ్లీషు పాప్ ఆల్బమ్స్‌ను అనుకరించి రూపొందించబోయిన ప్రయత్నం వికటించింది. శ్రియను ఓ ఐటమ్ సాంగ్‌లో పెట్టినా ఆ పాటకు ప్రేక్షకాదరణ లభించలేదు. ఇలియానాలో గ్లామర్ విరజిమ్మింపజేయడం దర్శకుని వల్ల కాలేదు. అయితే చిత్రంలోని మాటల్లో కొన్ని మంచి అర్థం మరి కొన్నింటిలో అశ్లీలం ధ్వనించింది. గతాన్ని గుర్తు పెట్టుకొంటే భవిష్యత్తులోకి వెళ్లలేవు. ఎదుగుదల మనిషికి తెలుస్తుంది; దిగజారే సమయంలో చేసే పనులు తెలియవు వంటివి ఆలోచింప చేస్తాయి. హీరోయిస్‌ను వుద్దేశించి ఫ్రంట్ సూపర్ - బ్యాక్ బంపరు, మాటల్లో రాని ఫీలింగ్ టచింగ్‌లో వస్తాయన్నవి అసహ్యంగా తోస్తాయి.

ఈ చిత్రంలో హీరోను స్కూటర్ సైలెన్సర్‌తో చేతిమీద కొట్టినా అది సొట్ట బడటం మినహా ఆయన చేతికి ఏమీ కాకపోవడం వంటివి అతిగా తోస్తాయి. ఫ్యాషన్ కోసం పెట్టిన హేర్ స్టయిల్ కూడా బాగా లేదు. అయితే పాత్రోచితంగా హీరో ప్రభాస్ నటనను మాత్రం తప్పు పట్టలేం. ప్రతినాయకుల పాత్రల్లో కనిపించే ప్రకాష్‌రాజ్, రాహుల్‌దేవ్‌లకు ఇటువంటి పాత్రలు కొట్టినపిండే. హీరోయిన్ ఇలియానాను పాటల కోసమే పెట్టినట్లుంది. మొన్నటి వరకు తెలుగు చిత్రాల్లో హీరోయిన్లుగా కనిపించిన కళ్యాణి, సుకన్య ఈ చిత్రంలో ఒకేమారు హీరో తల్లులుగా కనపడడం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. హాస్యభరిత సన్నివేశాలు లేని లోటు కూడా చిత్రాన్ని ప్రేక్షకులను చూడనివ్వలేదు. తానేదో ప్రేక్షకులను కనికట్టు చేస్తున్నానన్న భావనలో చెత్తనంతా చుట్టిన దర్శకుడు వంశీ చిత్ర వైఫల్యానికి బాధ్యత వహించక తప్పదు.



మున్నాలో ఇలియానా, ప్రభాస్.

చిత్ర కథలోనికి వెళ్తే మాఫియా నాయకుడు ఖాఖా (ప్రకాష్‌రాజ్) చేసే అవినీతి అక్రమాలకు అంతు లేకుండా పోయినా రాజకీయ నాయకులు, పోలీసులు, అధికారులు అతని అడుగులకు మడుగులొత్తుతుంటారు. జనచైతన్య పార్టీ నాయకుడు శ్రీనివాసరావు (కోట శ్రీనివాసరావు) పార్టీలో ప్రముఖులతో ఈ విషయం చర్చించి ప్రయోజనం లేక పోవడంతో పార్టీకి రాజీనామా చేసి ఖాఖాపై ప్రత్యక్ష పోరాటానికి దిగుతాడు. అప్పుడే కాలేజీలో చేరిన మున్నా (ప్రభాస్)కు ఖాఖా కుమారునికి, నిధి (ఇలియానా) మూలంగా గొడవలొస్తాయి. ఖాఖా కుమారుడిని మున్నా చితక బాదడంతో ఈ విషయం తెలిసిన ఆయన ఆగ్రహోదగ్రుడవుతాడు. తనకు అన్ని విధాలుగా అడ్డు తగులుతున్న శ్రీనివాసరావును ఓ ఫైన్‌మార్నింగ్ టిఫిన్‌కు పిలిచిన ఖాఖా కాస్త తగ్గమంటాడు. ఖాఖా ఫార్మసూటికల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలిస్తానని ఒంటరిగా శ్రీనివాసరావును మరో మాఫియా లీడర్ ఆత్మ (రాహుల్‌దేవ్) పిలిచినప్పుడు ఆయన హత్యకు గురవుతాడు. వాస్తవానికి ఈ హత్య ఖాఖా చేసినా పోలీసులు సాక్ష్యాలను తారుమారు చేస్తారు. ఈ సమయంలో రంగంలోకి దిగిన మున్నా హత్యా స్థలంలోని ఓ బులెట్ సహాయంతో ఖాఖాపై కేసు పెడతాడు. తనపై తరచూ దాడులు చేయడానికి ఖాఖా కారణమడగ్గా మున్నా తన గరళంలో దాచుకొన్న కాలకూటాన్ని వెలికి తీస్తాడు.

మున్నా తాను ఖాఖా కుమారుడని చెప్పడంతో పాటు తన తల్లి (కళ్యాణి) చనిపోవడానికి కారణాలు వివరించి, తండ్రి అంతు చూస్తానని ఛాలెంజ్ చేస్తాడు. ఈ పరిణామాలతో తండ్రికొడుకుల మధ్య పెద్ద యుద్ధమే జరుగుతుంది. ఈ యుద్ధంలో ఖాఖా ఓడిపోయి తన తుపాకితో తానే కాల్చుకొని చనిపోవడంతో చిత్రం ముగుస్తుంది. మున్నాలో హింసకు పెద్ద పీట వేయడం వల్ల ఈ చిత్రానికి పిల్లలను తీసుకెళ్లక పోవడమే ఉత్తమం.

బావ్‌ బామ్మ



తర్వాత బాపు దర్శకత్వం వహిస్తున్న చిత్రమిదే!

మనసంతా నువ్వే చిత్రంలో బాలనటిగా తూనీగ... తూనీగ పాటలో నర్తించిన బాలనటి సుహాని హీరోయిన్ అయ్యింది. చైత్ర సినీ సర్వీస్ సంస్థ బాపు దర్శకత్వంలో తీస్తున్న చిత్రంలో సుహాని నటిస్తుంది. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే ముళ్లపూడి వెంకట రమణ. వచ్చే నెలలో షూటింగ్ ప్రారంభమయ్యే చిత్రానికి సంగీతం విద్యాసాగర్, కెమెరా పిఆర్‌కె రాజు, కూర్పు శ్రీకర్‌ప్రసాద్ చేస్తారు. రాధాగోపాళం


అందం హిందోళం



తెలుగులో మూడు చిత్రాల్లో నటించిన సమీరారెడ్డి ఫిటినెస్ మీద చాలా జాగ్రత్తలు తీసుకొంటుంది. ఆమె సూర్యుడికన్నా ముందుగా లేస్తోందట. వ్యాయామాలు గట్రా చేస్తుందట. ఆహారంలో కొవ్వులూ, మసాలాలు లేకుండా చూసుకొంటుందట. కొందరమ్మాయిలు క్రాష్ కోర్సులు చేస్తున్నారు. రెండు వారాల్లో బరువు తగ్గిపోతున్నారు. ఇది మంచిది కాదు. తగ్గేందుకు ఒక పద్ధతి ఫాలో కావాలి. క్రమంగా తగ్గాలి. రీడింగ్ హఠాత్తుగా పడిపోకూడదు అని చెబుతున్న సమీరా, క్రమం తప్పకుండా రోజూ మసాజ్ చేయించుకొంటే మంచి ఫలితం వుం టుందంటోంది. మసాజ్ వల్ల కండ రాలు రిలాక్స్ అవుతాయి. రిలీఫ్ లభిస్తుందట.

నేను మంచి పిల్లను

నిశ్శబ్ద చిత్రంలో అమితాబ్ సరసన నటించిన 17 ఏళ్ల జియా ఖాన్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ ఈ చిత్రంలో నా పాత్ర మనస్తత్వాన్ని అర్థం చేసుకోకుండా బరితెగించి సెక్సీగా కనిపించానని వ్యాఖ్యానించే వారిని చూస్తే నాకు ఆశ్చర్యమనిపిస్తోంది. నా వ్యక్తిగత జీవితం తాలూకు ప్రభావం 'నిశ్శబ్ద్' పాత్రలో వుందని భావించే వాళ్లూ వున్నారు. నిజానికి అలాంటిదేం లేదు. నా బాల్యం సంచలనాలమయం కాదు. నేను తలకు మూనె రాసుకొని, మెత్తగా దువ్వుకొని క్లాసులో మొదటి వరసలో



కూర్చొన్న బుద్ధిమంతురాల్ని. టీచర్లకు నేనంటే ఎంతో ఇష్టం. మా అమ్మ నటి. పెళ్లయిన తర్వాత నటించడం మానుకొంది. మేం ముగ్గురు అమ్మాయిలం. ఇప్పుడు మానాన్న మాతో కలిసి లేడు. అమ్మానాన్న విడిపోయారు. ఆయన ఎక్కడున్నాడో తెలీదు. నేను బ్యాంకింగ్ రంగంలో రాణించాలని అమ్మ కోరుకొంది. కానీ 'నిశ్శబ్ద్' చిత్రం ద్వారా నటినయ్యానంది.

నా మొగుడు నాకే స్వంతం



తెలుగులో సూర్యం చిత్రంలో నటించిన ముంబాయి భామ సెలీనా జైట్లీ బాలీవుడ్‌లో బిజీగా వుంది. ఏ విషయాన్నైనా సెలీనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడుతుంది. నన్ను ప్రేమించమని వెంటపడేవాళ్లు చాలామంది వున్నారు. అయినా ఏదో ఒక రోజు ప్రేమలో పడతానేమో? ఒకటి మాత్రం కచ్చితంగా చెప్పగలను. అతను నన్ను మాత్రమే ప్రేమించాలి. పక్కచూపులు చూస్తే ఏ మాత్రం ఒప్పుకోను. ముందు వాణ్ణి బలంగా ఒక్క తన్ను తంతాను. ఆ తర్వాత వాడి జీవితాన్ని సరక్షపాయం చేసేందుకు నేను చేయాల్సినవన్నీ చేస్తాను. అటువంటి వాళ్లను వదిలేది లేదు. ఆడవాళ్ల బాగున్నారంటూ మమ్మల్ని, మా అందాల్ని కీర్తిస్తూ పొగడటం మగవారి జన్మహక్కు ముందుగా అతను తన మనసులోని మాటను చెప్పే వరకు వేచి వుంటాను. ఈ విషయంలో తాను సంప్రదాయాన్నే పాటిస్తానంది.

ఐశ్వర్యపై చిటపట



ఐశ్వర్యరాయ్ - అభిషేక్ బచ్చన్‌లు తమ పెళ్లికి బాలీవుడ్‌లో ప్రముఖులను పిలక పోవడంతో వారంతా వీరిద్దరిపై కారాలు, మిరియాలు నూరుతున్నారు. సల్మాన్, షారూఖ్, అమీర్, ఫరాఖాన్‌లకు ఐశ్వర్య వివాహ ఆహ్వాన పత్రిక అందలేదు. సైఫ్‌ఖాన్, ఫర్దీన్‌ఖాన్, జాయేద్‌ఖాన్‌లతో కూడా ఐశ్వర్యకు మంచి సంబంధాలే వున్న ప్పటికీ వాళ్లకు పెళ్లి పత్రికలు వెళ్లలేదు. అమితాబ్ నటించిన 70 సినిమాలకు మాటలు వ్రాసిన సలీమ్, సొహైల్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్‌లు కూడా ఈ విషయమై కుతకుతలాడుతున్నారు. అభిషేక్ సినిమాలకు ఎక్కువగా పనిచేసిన కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ కూడా ఆహ్వానం అందక పోవడం చర్చనీయాంశమయ్యింది. దర్శకుడు కరణ్‌జోహార్, సంజయ్‌దత్, అజయ్‌దేవగణ్, కాజోల్, సునీల్‌శెట్టిలకు మాత్రమే వీరి పెళ్లిపత్రికలు వెళ్లాయి. వీరంతా అభిషేక్‌కు క్లోజ్ అట. తనకు బాగా దగ్గరైన వారికి కూడా ఐశ్వర్య రాయ్ పెళ్లి పత్రికలు పంపలేక పోవడానికి కారణాల అన్వేషణలో పలువురున్నారు.

సిటీ కేబుల్ సూపర్ తంబోల

జమీన్‌రైతు

జమీన్‌రైతు, సిటీ కేబుల్ (ఎసిఎన్‌టివి ఛానల్)

సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు GEM ఛానల్‌లో సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!

ఫుల్ హౌస్‌కు బహుమతి

కలర్ టివి



మూడు 'రో'లకు మూడు బహుమతులు

'టాప్ రో' విజేతకు సెల్‌ఫోన్

'మిడిల్ రో' విజేతకు ఇన్‌స్టెంట్ వాటర్ హీటర్

'బాటమ్ రో' విజేతకు గిఫ్ట్ ఓచర్

ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకవైపు వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే టిక్కెట్లు లభిస్తాయి.

ఎప్పుడు ప్రేమిస్తానో?



బాలీవుడ్‌లో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న రాణీముఖర్జీ, తార రమ్‌పమ్ చిత్రంలో కురచ దుస్తులతో నటించింది. వున్నట్టుండి... ఇదేమిటి అని నోరెళ్లబెట్టే వారితో ఇందులో పాత్రకు ఆ రకమైన దుస్తులు తప్పదంది. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఈ చిత్రంలో నా పాత్ర తీరుతెన్నులను చెప్పాడు. దీంతో నా బరువు తగ్గాల్సి వచ్చింది. దీనిమూలంగా ఈ చిత్రంలో చిన్న పిల్లలా కనపడ్డానంది. ప్రేమ విషయమై అడిగితే ప్రేమ ఏ తిథిలో... ఏ వారంలో... ఏ పక్షంలో పుడుతుందని ఎవరైనా చెప్తారా? పుడితే పుట్టనివ్వండి నేనింతవరకు ఎవరినీ ప్రేమించలేదంది.

హాలీవుడ్‌కు ప్రియాంక

జన వినోదానికే ఓటేస్తోంది ప్రియాంక చోప్రా. అదీ హాలీవుడ్ వాళ్లతో కలిసి. టైటానిక్ ఫేం లియోనార్డ్ డికాప్రియాతో కలిసి ప్రియాంక ఇటీవల మలేషియా వెళ్లింది. అక్కడ గ్రాండ్‌ప్రిక్స్ పేరుతో నిర్వహించే కార్ల పోటీని తిలకించి చప్పట్లు కొట్టేందుకు సిద్ధమైంది ప్రియాంక. ఆ పోటీకి వీళ్లిద్దరూ ముఖ్య అతిథులు. అగ్రశ్రేణి హాలీవుడ్ దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ కూడా అక్కడకు వచ్చారు. ప్రియాంక హోయలు చూసి ఒక అవకాశం ఇస్తానని ప్రియాంక చోప్రాకు, స్టీవెన్ స్పీల్‌బర్గ్ చెప్పినట్లు ముంబాయిలో ప్రచారం జరుగుతుంది.



నాది హైదరాబాదే!


కూలీ, నిన్నేపెళ్లాడుతా ఫేం టబు పక్కా హైదరాబాదీ. ఆమె హైదరాబాద్‌లోనే పుట్టింది. బాలీవుడ్ చిత్రాల్లో బిజీగా వున్నా హైదరాబాద్‌లో వుండనే ఇష్టపడుతుంది. ఈ విషయమై వివ



రిస్తూ హైదరాబాద్ నేను పుట్టి పెరిగిన నగరం. నేనెంతగానో అభిమానించే ప్రాంతం. నా జీవితాంతం హైదరాబాద్‌లోనే వుండి పోవాలనుకున్నాను. ఆ నగరాన్ని విడిచిపెట్టి ముంబాయి వస్తానని ఏనాడూ అనుకోలేదు. నిజంగా ఇది ఊహకందని విషయం. ఇప్పటికీ హైదరాబాద్‌కు వెళ్లాలంటే అమ్మదగ్గరికి వెళ్తున్నంత ఆనందం కలుగుతుంది. ముంబాయిలో గ్లామర్ వుందంటారు. నాకైతే హైదరాబాద్‌లో అంతకు మించిన ఆత్మీయత వుంది. నన్ను అభిమానించే బంధువులూ, స్నేహితులు మూసీ నది తీరంలోనే వున్నారు. ఒంటరిగా గదపడం, ఊహల్లో తేలిపోవడం తనకిప్పటికీ ఇష్టమంటుంది.

నిబంధనలకు నీళ్లొదిలిన నర్సింగ్ స్కూళ్లు!

వృత్తులలో సేవా ప్రవృత్తిగల నర్సింగ్ వృత్తి అంటే అందరికీ ఎనలేని గౌరవం. ఈ వృత్తిలో రోగులకు ఎంతో సేవ చేయవచ్చు. నెల్లూరు కేంద్రంగా ప్రతి ఏటా ఈ వృత్తిలోకి వందలాది మంది యువతులు అడుగు పెడుతు



న్నారు. నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ ఉద్యోగం రాకపోయినా ప్రయివేటు ఆస్పత్రులలో, విదేశాల్లో మంచి అవకాశాలు దొరుకుతుండ డంతో ఈ వృత్తిని అభ్యసించను పలు వురు ఆసక్తి చూపుతున్నారు.

నర్సింగ్ శిక్షణ కోసం ఎక్కువగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువతులు చేరుతున్నారు. నర్సింగ్ స్కూల్స్ నిర్వాహకులు మాత్రం ప్రభుత్వం రూపొందించిన నిబంధన లను పాటించకుండా శిక్షణ పొందేవారి నుంచి ఇష్టానుసారంగా వేలాది రూపా యలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. పేద కుటుంబాలకు చెం దిన యువతులు ఏదైనా ఇబ్బందుల కారణంగా సకాలంలో ఫీజులు చెల్లించ కుంటే శిక్షణ కాలం పూర్తి అయినా సర్టిఫికేట్లు ఇవ్వకుండా నర్సింగ్ స్కూల్ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తు న్నారు. నర్సింగ్ శిక్షణ కోసం వచ్చేవారు తప్పనిసరిగా స్కూల్స్‌కు సంబంధించిన హాస్టల్స్‌లో వుండాలి. దీంతో కోర్సు పూర్తి చేయడానికి, హాస్టల్స్‌కు కలిపి ఒక్కో విద్యార్థిని సంవత్సరానికి 10

జిల్లాలో నర్సింగ్ శిక్షణ ఇచ్చే స్కూళ్లు 32 నడుస్తున్నా నిబంధనలు పాటించేవి మూడంటే మూడు. కాని వైద్య ఆరోగ్య శాఖాధికారులు వీటి గురించే పట్టించు కోవడం లేదు.

నుంచి 15వేల రూపాయలు చెల్లిస్తు న్నారు. ఇవికాకుండా బుక్స్, ప్రాక్టికల్స్, యూనిఫాం కోసం అదనంగా చెల్లిం చాలి.

జిల్లాలో నర్సింగ్ శిక్షణ ఇచ్చే 32 స్కూల్స్ వున్నాయి. వీటిలో నెల్లూరు నగరంలో 25, కావలిలో మూడు, ఆత్మకూరులో ఒకటి, గూడూరులో రెండు, నాయుడుపేటలో ఒకటి వున్నాయి. నర్సింగ్ శిక్షణ ఇచ్చేందుకు స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అను మతి ఇస్తుంది. ఆయా స్కూల్స్ స్వోమ తను బట్టి సంవత్సరానికి ఎంతమంది



విద్యార్థినులకు ప్రవేశం కల్పించాలో కూడా ప్రభుత్వం నిర్ణయిస్తుంది. నర్సు ట్రైనింగ్ స్కూల్స్‌లో ప్రవేశం కల్పించేం దుకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛేర్మన్‌గా జిల్లా కాయింట్ కలెక్టర్, సభ్యులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ వున్నారు. వీరి సమక్షంలోనే నర్సు ట్రైనింగ్ అడ్మిషన్లు నిర్వహించాలి. అడ్మి షన్ల సమయంలో మెరిట్ కోటా సీట్లు పూర్తి అయిన తర్వాత మేనేజ్‌మెంటు కోటా సీట్లను భర్తీ చేయాలి. ప్రభుత్వ కోటా కింద నామమాత్రంగా సీట్లను భర్తీ చేస్తున్నారు. మేనేజ్‌మెంటు కోటా కింద భర్తీ చేసే సీట్లకు అధిక మొత్తంలో

తొరవ 14వ పేజీలో

దొరగారి ఆట కట్టు

16వ పేజీ కొరవ

సస్పెన్షన్ తర్వాత జరిగిన డ్రామా మరింత అసహ్యంగా మారింది. తెలంగాణ సాధనే తమ ధ్యేయంగా చెప్పుకున్న తెరాస ఐదా నేతలు బజారునపడి ఒకర్నొకరు దూషించుకున్న వైనం ఆ పార్టీ పరువును గంగ పాలు చేసింది. ఎక్కడో గుజరాత్‌లో బిజెపికి చెందిన ఎమ్మీ బాపూభాయ్ కటారాను పట్టుకున్నారు. తీగలాగితే ఇంకా కదులుతున్నది. నిజామాబాద్‌కు చెందిన మరొక బ్రోకర్, రషీద్ స్నేహితుడు సలీమ్ కూడా పోలీసుల చేతికి చిక్కితే ఇంకెన్ని పేర్లు బైటకొస్తాయో చెప్పలేం.

ఇక ఇప్పుడు వేరు కుంపటి కోసం నరేంద్ర ప్రయత్నాలు ప్రారంభించాడు. తన పార్టీ "తెలంగాణ సాధన సమితి" పునరుద్ధరిస్తానంటున్నాడు. తెలంగాణ సాధించడమే ధ్యేయంగా ముందుకొచ్చిన కెసిఆర్, నరేంద్రలిద్దరూ పాస్‌పోర్టుల కుంభకోణంలో పరువు పోగొట్టుకున్నారు. ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నది. తెరాస ఆరేళ్ల చరిత్ర చూస్తే ఆ పార్టీ నష్టాల్లో వున్నప్పుడల్లా కాంగ్రెస్ దాన్ని ఆదుకుంటూ వచ్చింది. ముఖ్యంగా తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నాయకులు అతి ఉత్సాహంగా తెరాసను ఆదుకోడానికి ముందు వరుసలో నిలిచేవారు. నిజానికి 2004 ఎన్నికల్లో తెలంగాణలోని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలన్నింటిలోను అభ్యర్థుల్ని పోటీకి దింపాలా వద్దా అన్న మీమాంసలో తెరాస వుండింది. ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో కెసిఆర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అప్పుడు తెరాసతో పొత్తుకు దిగి కాంగ్రెస్ ఆ పార్టీని ఆదుకున్నది. పరిమితంగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు తెరాసకు కేటాయించి ఆ పార్టీని గట్టున పడేసింది కాంగ్రెస్.

అదే తెరాసకు ఎక్కడలేని బలాన్ని ఇచ్చింది. ఐదుగురు ఎమ్పీలు, 26 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీ నుంచి గెలిచారు. కెసిఆర్, నరేంద్ర యుపిఎలో చేరారు. కేంద్రమంత్రులు అయ్యారు. ఆరుగురు తెరాస ఎమ్మెల్యేలు ఇక్కడ రాష్ట్రంలో మంత్రులు అయ్యారు. తెరాస ప్రభంజనం అంతటితో ఆగలేదు. యుపిఎ కనీస ఉమ్మడి కార్యక్రమంలో తెలంగాణ అంశాన్ని చేర్పించింది. ప్రణబ్ ముఖర్జీ అధ్యక్షతన యుపిఎ ఒక ఉప సంఘాన్ని కూడా కేటాయించింది. తెలంగాణపై రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయ సాధన ఈ కమిటీ లక్ష్యం. కానీ కెసిఆర్ ఇంతలో తన ఆరుగురు మంత్రులను రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గం నుంచి వెనక్కు పిలిచారు. యుపిఎలో కొనసాగుతూనే రాష్ట్రంలో వైఎస్‌తో పోరుకు దిగాడు కెసిఆర్. అదే ఏడాది జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తెరాస ఒంటరి పోరుకు దిగి భంగపడింది. తప్పు తెలుసుకున్న కెసిఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకున్నాడు. అది కూడా అంతగా ఫలితాలు ఇవ్వలేదు. అటు చూస్తే తెలంగాణపై కాంగ్రెస్ హైకమాండ్ తాత్సారం. ఇటు చూస్తే తెలంగాణ ప్రజల్లో దిగజారుతున్న తన పార్టీ ప్రతిష్ట. పరోవైపు తెలంగాణకు చెందిన కళాకారులు, కవులు, రచయితలు, మేధావులు తెలంగాణ వాదాన్ని మరింత బలోపేతం చేయడం. వీటన్నింటితో కెసిఆర్, నరేంద్ర ధ్యాయం నిరాశ, నిస్పృహలకు లోనయ్యింది. యుపిఎ నుంచి బైటపడింది తెరాస.

ఇంతగా దిగాలుపడ్డ తెరాసకు మళ్లీ ఊపిరి పోసింది కాంగ్రెస్ హైకమాండ్. పిసిసి అధ్యక్షుడు కంచర్ల కేశవరావు, కరీంనగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు ఎం.సత్యనారాయణరావు సవాళ్లు చేసి కరీంనగర్ ఉప ఎన్నికకు కారణం అయ్యారు. ఆనాడు కలిసొచ్చిన అనేక కారణాల వల్ల భారీ మెజారిటీతో కెసిఆర్ గెలిచాడు. ఇంతలో ఇప్పుడు పాస్‌పోర్టుల కుంభకోణం అకస్మాత్తుగా వచ్చి పడింది. కెసిఆర్‌కు ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితి. నరేంద్రను బైటకు పంపించి వరంగల్‌లో "విశ్వరూప ప్రదర్శన" ర్యాలీ నిర్వహించాడు కెసిఆర్. తెలంగాణ వచ్చి తీరుతుంది. 2009 వరకు ఆగండి అంటూ వరంగల్ సభలో తెలంగాణ ప్రజలకు కెసిఆర్ కొత్త హామీ ఇచ్చాడు.

అవినీతి ఊట

11వ పేజీ కొరవ

అద్దె చెల్లించాలి. ఇందుకు అద్దె తీసుకున్న వాహనం నెలలో 2500 కిలోమీటర్లు తిరగాల్సి వుంది. డిఇలు అద్దెకు తీసుకున్న వాహనాలను, తమ పిల్లలను స్కూల్లో దింపి రావడానికి, బంధువుల శుభకార్యాలకు, స్వంత పనులకు వినియోగించుకుంటూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు.

సింగిల్ నెంబర్లాట

7వ పేజీ కొరవ

వాసంపై స్పష్టమైన హామీ ఇవ్వక పోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. కృష్ణాపట్నం పోర్టు అభివృద్ధి కోసం రామలింగాపురం, పాదర్తిపాళెం, ఆదాలనగర్‌లను చిల్లకూరు మండలం మిద్దెరేవుకు తరలించాల్సి వుంది. మరోవైపు థర్మల్ కేంద్రం కోసం శంభుని తోపు, అయ్యావారపుకండ్రిగ గ్రామాలను, సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రం కోసం నక్కలమిట్ట గ్రామాలను ఖాళీ చేయించాల్సిన పరిస్థితి. ఇనుప ఖనిజం ఎగుమతి వల్ల రామలింగాపురం వాసులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇనుప ఖనిజం దుమ్ము, ధూళి వల్ల ఉప్పు పరిశ్రమ నష్టాలు పాలు కాబోతుంది. అధికారులు పునరావాసంపై తగిన శ్రద్ధ వహించి బాధితులను ఆదుకోవాల్సి వుంది.

తొలి తెలుగు వెలుగు

15వ పేజీ కొరవ

అనంతరామశాస్త్రి జయించినట్లు పునుగు శ్రీకంఠం విక్రమ సింహపురి సర్వస్వంలో పేర్కొని వున్నారు. ఈ ఉదంతాన్ని గూర్చి "కథలు ప్రచారంలో వున్నాయి" అని పురుషోత్తం తెలిపాడు. కథలు ప్రచారంలో వున్నాయన్నప్పుడు ఈ ఉదంతం యథార్థాన్ని గూర్చి అనుమానించవలసి వస్తుంది.

"యత్ర దూపా: తత్రగుణా:" అన్నట్లు ఈ పుస్తకం విషయ వివేచనకు అనుగుణంగా చక్కగా ముద్రించబడింది. ముఖపత్రం మీద పీవుల్స్ ఫ్రెండ్ Facsimile, దంపూరు నరసయ్య చేఫాలు వర్ణశోభితంగా ముద్రించబడ్డాయి. పుస్తకం వెనుక అట్ట మీద రచయిత ఫొటో, జీవిత, సాహిత్య వివరాలు క్లుప్తంగా ఇవ్వబడ్డాయి.

ఈ గ్రంథం డాక్టర్ కాళిదాసు పురుషోత్తం పరిశోధనా పాటవానికి అద్దం పడ్తుంది. ఆధునిక సామాజిక చరిత్రకారులు, జర్నలిజం చరిత్ర మీద ఆసక్తి కలవారు ఇది తప్పకుండా చదవాల్సిన గ్రంథం.

నర్సింగ్ స్కూళ్లు

13వ పేజీ కొరవ

ఫీజులు వసూలు చేస్తున్నారు.

నర్సు ట్రైనింగ్ స్కూల్స్ ఎలా పని చేస్తున్నాయి? ప్రభుత్వం జారీ చేసిన నిబంధలను పాటిస్తున్నాయా లేదా విద్యార్థినుల నుంచి ఫీజు ఎంత వసూలు చేస్తున్నారు? అన్న విషయాలను తెలుసుకునేందుకు వున్నతాధికారులు తరచూ నర్సు ట్రైనింగ్ స్కూల్స్‌ను తనిఖీ చేసి సంబంధిత రికార్డులను పరిశీలించాలి. రికార్డులతో పాటు విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి

అయితే నర్సింగ్ స్కూల్స్ యాజమాన్యం సమర్పించే మామూళ్లు తీసుకుని స్కూల్స్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు అధికారులు. ఒక్కో స్కూల్ నుంచి సంవత్సరానికి 20వేల రూపాయలు వైద్యఆరోగ్య శాఖాధికారులకు అందుతున్నాయి. ఇవికాకుండా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ మంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఖర్చుల కోసం మరింత వసూలు చేసుకుంటున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన స్కూల్స్‌పై వచ్చిన ఫిర్యాదులు నేటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల వద్ద పెండింగ్‌లో వున్నాయి.

వరి రకాలు

15వ పేజీ కొరవ

చర్యలు చేపట్టాలి. కార్బోఫ్యూరాన్ గుళికలు (కిలో 6సెంట్ల నారుమడికి) లేదా పొరేట్ గుళికలు (అరకిలో 1.6 సెంట్ల నారుమడికి) విత్తిన 10 రోజులకు వాడాలి. గుళికలను వాడినప్పుడు నీటిని రెండు అంగుళాల వరకు వుంచాలి. గుళికలను వాడిన తర్వాత రెండు రోజుల వరకు నీటిని పెట్టడం, తీయడం చేయకూడదు. గుళికలు వాడినట్లయితే మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటర్లు లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి 10వ రోజున ఒకసారి, 17వ రోజున మరోసారి పిచికారి చేసి చీడపీడల నుంచి పైరుని రక్షించుకోవాలని ఏరువాక కోఆర్డినేటర్ డా॥వద్మోదయ, సీనియర్ శాస్త్రవేత్త డా॥రవీంద్రకుమార్‌రెడ్డి చెప్పారు.

మండల సమావేశం

7వ పేజీ కొరవ

కొని వుంది. వేలాది రూపాయలు జీతం మాత్రం ప్రభుత్వం నుంచి తీసుకొంటూ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహించకుండా, ఆస్పత్రికి వచ్చే వారిని సొంత ఆస్పత్రికి రమ్మంటూ సలహాలు ఇవ్వడం ఆమె నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇటీవల కొడవలూరు మండలం కొత్తపెంగళ్లకు చెందిన గర్భిణీ పురుడు పోసుకోవడానికి ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే మహిళా డాక్టర్ లేరు. దీంతో డిసిఎస్ దశరథరామయ్య మహిళా డాక్టరుకు ఫోన్ చేసి చెప్పినా తాను బిజీగా వున్నానని చెప్పడంతో దశరథరామయ్య గర్భిణీకి పురుడు పోసి పంపారు. ఇప్పటికే డాక్టర్లు, వైద్య సిబ్బంది రెండు వర్గాలుగా చీలిపోయి వున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఐచ్చి ఆస్పత్రిని పేదలకు అందుబాటులో తేవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

అడ్డె కార్ల వ్యాపారం

7వ పేజీ కొరవ

గిస్తున్న టాటా సుమో స్వంత బంధువులకు చెందినది. ఈ సుమోకు నెలకు 18వేల రూపాయలు అద్దె కింద ప్రతి నెలా ఖజానా నుంచి డ్రా చేస్తున్నారు. పరిశ్రమల శాఖ ద్వారా జిల్లాలో ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగవు. అయినా కూడా ఈ అధికారి అద్దె వాహనం ఎందుకు వినియోగిస్తున్నారో ఆ శాఖ వున్నతాధికారులకే తెలియాలి.

ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. కొన్ని శాఖల అధికారులకు జిల్లాలో పర్యటించే కార్యక్రమాలు లేకపోయినా స్వంత వాహనాలు అద్దె వాహనాలుగా తీసుకుని వేలాది రూపాయల ప్రభుత్వ నిధుల్ని స్వాహా చేస్తున్నారు. జిల్లా వున్నతాధికారులు స్వందించి అద్దె వాహనాల విషయం ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాల్సిన అవసరం వుంది.

ముఖ్యమంత్రి

మొదటి పేజీ కొరవ

పనబాక లక్ష్మి మాత్రం దీన్ని ప్రతిష్టా సమస్యగా చేపట్టారు. పత్రికల వారి దగ్గర ఆ విషయం ప్రకటించడమే కాకుండా, నేరుగా ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి కూడా నివేదించారు. పార్టీ ఓటమికి బాధ్యులను గుర్తించదలిస్తే జిల్లాలో చాలామంది ఆ కోవ క్రిందవస్తారని వాదించారామె. మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆమెతో కలిసి సోనియా గాంధీ వద్దకు వెళ్లడం గమనించవలసిన పరిణామం. సాధారణంగా ఇటువంటి రాజకీయ వివాదాలలో తల దూర్చేతత్వం కాదాయనది. ఎవరికీ చిక్కకుండా ఒంటికి వంటాముదం పూసుకుని తిరగడం ఆయన లక్షణం. అయితే తన ఎమ్పీ నియోజక వర్గానికి చెందిన మేకపాటి శేఖరరెడ్డి కూడా బాధితులలో వుండడం వల్లనో; లేక కావలి రాజకీయాలలో తమ మీద తిరుగుబాటు చేస్తున్న చిరంజీవి రెడ్డి వర్గానికి ఆనం సోదరుల వత్తాసు వుందన్న సందేహంతోనో సస్పెన్షన్ ఉప సంహరించమని సోనియా వరకు వెళ్లారాయన.

ఇదంతా ముఖ్యమంత్రి వ్యూహం అని తేలిపోవడంతో ప్రభాకరరెడ్డి కూడా తన కార్యస్థానాన్ని హైదరాబాదుకు మార్చారు. నేరుగా కెవిపి రామచంద్రరావు వద్దకు వెళ్లి, ఏ కారణంతో చేసినా, ఈ సస్పెన్షన్ వల్ల మా పరువు భంగం కల్గకున్నది కాకర్లి వెంటనే రద్దు చేయించండి అని గట్టిగా కోరాడు. కాపీ కెవిపి అంతే గట్టిగా, ముఖ్యమంత్రి వెనక్కు వచ్చేవరకు వేచి చూడక తప్పదని తేల్చి చెప్పాడట. అన్ని రోజులు ఆగనవ్వే ఆ పరువేమి కాదా అన్నది ప్రభాకరరెడ్డి అందోళన. అయితే వేచి చూడడం తప్ప ఆయన చేయగలింది కూడా ఏదీ లేదు. అందరు రాజకీయవాదుల వలె అవేశంతో నిర్ణయాలు తీసుకునేతత్వం కాదాయనది. రాజకీయంతో పాటు ఇతరత్రా విషయాలు కూడా ఆలోచించక తప్పని పరిస్థితి. అందువల్ల ఇంత జరిగినా ఏ మాత్రం తొందర పడడం లేదు; ఒక్క వత్తిక ప్రకటన చేయలేదు; ఒకరిని తప్పు పడుతూ విమర్శ చేయలేదు; సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నాడు.

అయితే సస్పెన్షన్ ఉపసంహరణ అంత సులువా అన్నది ప్రశ్న. రాష్ట్ర రాజకీయాలలో తన మీద అసమ్మతి రేపుతున్న కాంగ్రెస్ వాదులకు హెచ్చరిక చేయడం కోసం ఈ వ్యూహం అనుసరించాడు ముఖ్యమంత్రి. తన మాట కాదంటే ఎంత పెద్ద వాడికైనా తోక కత్తిరించి వేస్తా అని బెదరించడలి దాడు. ఆ వుద్దేశం మనసులో వున్నపుడు, చేసిన సస్పెన్షన్ వెనక్కు తీసుకుంటే, తన మీద భయం తేలిపోతుంది కదా? అయితే మరొక ప్రక్క ఈ తప్పు సరిదిద్దుకోవడం ముఖ్యమంత్రికి కూడా అంతే అవసరంగా కన్పిస్తున్నది. నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలో మాత్రమే ఈ నిర్ణయం తీసుకుని; ఇదే మాదిరి పార్టీ ఓటమి ఎదురైన మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలలోను; క్రాస్ ఓటింగ్ బాగా జరిగిన నిజామాబాద్, నల్గొండ జిల్లాలలోను కళ్లు మూసుకున్నాడు ముఖ్యమంత్రి. దానిపై రాష్ట్రంలో పెద్ద రచ్చ లేస్తున్నది. అక్కడొక నిర్ణయం, ఇక్కడొక నిర్ణయమా అని ప్రశ్నించే వారి సంఖ్య పెరిగిపోతున్నది. ఆ ప్రశ్నలకు ఆయన ఢిల్లీలో కూడా సమాధానాలు చెప్పుకోవడం కష్టం. అందువల్ల అమెరికా నుంచి తిరిగి రాగానే, ఇంకా చెప్పాలంటే రాబోయే ముందు కూడా సస్పెన్షన్ ఉత్తర్వులు ఉపసంహరించుకున్నా ఆశ్చర్య పడవలసింది ఏదీ లేదు.

Before the IV Addl Accidents claims Tribunal, Nellore

M.V.O.P.No:574/2006

Danam Bujji Babu — Claimant

VS

Ch.Pushpa and another — Respondents

NOTICE

To, R1, Ch.Pushpa
W/o Bala Subrahmanyam
Auto Owner, near M.D.O. Office
Sullurpet, Nellore Dist.

పై నంబరున పిటిషనర్ నష్ట పరిహారములు కోరుచూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తము తేది. 17.5.2007న వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకి మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసింది. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

K.A.S.Guptha B.Sc., B.L.
K.M.Krishna B.A., B.L.
Advocates for Petitioner, Nellore-1.

Before the IV Addl Accidents claims Tribunal, Nellore

M.V.O.P.No:575/2006

Venati Nagamma — Claimant

VS

Ch.Pushpa and another — Respondents

NOTICE

To, R1, Ch.Pushpa
W/o Bala Subrahmanyam
Auto Owner, near M.D.O. Office
Sullurpet, Nellore Dist.

పై నంబరున పిటిషనర్ నష్ట పరిహారములు కోరుచూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తము తేది. 17.5.2007న వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకి మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసింది. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

K.A.S.Guptha B.Sc., B.L.
K.M.Krishna B.A., B.L.
Advocates for Petitioner, Nellore-1.

ఇంగ్లీషు జర్నలిజంలో

తొలి తెలుగు వెలుగు - దంపూరు నరసయ్య!

విశ్వనాథవారు రామాయణ కల్పవృక్షం రచించడానికి కారణం "జీవుని వేదన" అని కల్పవృక్షంలోనే చెప్పుకొన్నాడు. ఈ వేదన ప్రతి రచయితలోనూ వుంది అతనిచేత రచనలు చేయిస్తుందని నా విశ్వాసం. ఆ వేదనే డాక్టర్ కాళిదాసు పురుషోత్తం చేత "ఇంగ్లీషు జర్నలిజంలో తొలి తెలుగు వెలుగు - దంపూరు నరసయ్య" గ్రంథ రచన చేయించిందని నేను ఆగ్రంథం సమగ్రంగా చదివి చెప్తున్నాను.

ఒక రచయిత మంచి గ్రంథాన్ని రచించాడంటే, ఆ గ్రంథానికి సంబంధించిన విషయ బీజావాపం ఎన్నో ఏళ్లకు ముందు అతని మనసులో జరిగి, మేధస్సు నుంచి దాని ఎదుగుదలకు కావలసిన జ్ఞాపకశక్తిని క్రమక్రమంగా పెంపొందించుకొని, చివరకు జ్ఞానప్రసూన ఫలదాయకమైన మహావృక్షంగా రూపొందుతుంది. కావలి సోదరులను గూర్చి నేను రచించిన గ్రంథాల ద్వారా ఇది నా అనుభవంలోకి వచ్చిన విషయం.

సరైన పోలిక అవునో కాదో కాని, దంపూరు నరసయ్య పురుషోత్తం మనసును ఆవహించి భేతాళుడు విక్రమార్కుణ్ణి పట్టుకొన్నట్లు పట్టుకొన్నాడు. 1990లో 'జమీన్‌రైతు' స్వర్ణోత్సవ సంచికలో అతను రాసిన "పత్రికలకు నెలవు నెల్లూరు" (1861-1947) పరిశోధన వ్యాసంలో, తర్వాత ఉదయం దినపత్రికలో ప్రచురించిన వ్యాసంలో, రేడియో ప్రసంగాల్లో నరసయ్య కృషిని గురించి, కొంత విపులంగానే ప్రస్తావించాడు. ఒక ఆలోచన వామన రూపం నుంచి ఎదిగి, ఇపుడు 2007లో త్రివిక్రమ రూపంలో 240 పుటల పరిశోధనా గ్రంథంగా మనకు సాక్షాత్కరించింది.



ఏదో ఒక రంగంలో విఖ్యాతులై కీర్తి, యశస్సు ఆర్జించిన వ్యక్తుల జీవితాలను గురించి, ఒక గ్రంథం రాస్తే, ఆ రచయితకు ఆ విఖ్యాత పురుషుని యశఃకీర్తుల్లో కొంతైనా చెందుతాయి. ఇటువంటి జీవిత చరిత్రల రచన అరుదేమీ కాదు. పురుషోత్తం చేసిన గొప్ప పని అది కాదు. తెలుగువారి ఇంగ్లీషు జర్నలిజం చరిత్రలో విస్మృతిలోకం (LIMBO)లోకి జారిపోయి, నామావశిష్టంగా మిగిలిన దంపూరు నరసయ్యను తన రచన ద్వారా ఆంధ్రుల స్మృతిపథంలో, జర్నలిజం చరిత్రలో ఒక అధ్యాయానికి అర్హుడైన చారిత్రక పురుషుడుగా పునరుజ్జీవింప జేశాడు. నరసయ్య ఇంగ్లీషు జర్నలిజంలో తొలి తెలుగు వెలుగైతే, నెల్లూరువాడే అయిన స్వతంత్ర, స్వరాజ్య మొదలైన ఆంగ్ల పత్రికల సంపాదకుడు, జర్నలిజం చరిత్రలో చిరయశస్సు పొందిన భాసా సుబ్బారావు మలివెలుగు అని చెప్పవచ్చు. ఇంగ్లీషు జర్నలిజం చరిత్రలో ఆంధ్రులకొక ప్రత్యేక స్థానం వుంది. ఇంగ్లీషు పత్రికల స్థాపక సంపాదకులుగా విశేష ఖ్యాతినార్జించిన కోటం రాజు రామారావు, కోటంరాజు పున్నయ్య, ఏ.ఎస్.రామన్, సి.వై.చింతామణి, ఎం.చలపతిరావు మొదలైన వారందరూ ఆంధ్రులే. ఇటువంటి వారి సరసన ఆద్యుడుగా ప్రకాశించతగ్గవాడు దంపూరు నరసయ్య అని పురుషోత్తం నిరూపించాడు. నరసయ్య సాగించిన పీపుల్స్‌ఫ్రెండ్ (1881-1897) రాశిలో, వాసిలో ఆనాటి ఇతర పత్రికలకు తీసిపోదని, పురుషోత్తం అనేక ఉద్ధరణలు ఇచ్చి, ఆధారాలతో సాధికారంగా నిరూపించాడు.

కొన్ని పరిశోధనలకు ఆధారాలు అందుబాటులోకి వుండి, సులభంగా లభిస్తాయి. ఆంధ్రులు పూర్తిగా విస్మరించిన మహాపత్రికా రచయిత దంపూరు నరసయ్య, జీవిత విశేషాలకు సంబంధించిన ఆధారాలను సంపాదించడం సులభ సాధ్యమైన విషయం కాదు. నరసయ్య జీవితానికి, ఆయన పత్రికలకు సంబంధించిన ఆధారాల సేకరణలో పురుషోత్తం చేసిన శ్రమ, మేధో పరిశ్రమ ఈ పుస్తకంలో ప్రతి పుటలో ప్రతిఫలించింది. ఈ పుస్తకం మొదట అధ్యాయం "అర్థ సత్యాలు అసమగ్ర ప్రయత్నాలు" ఇట్లా ముగించాడు. నరసయ్య చితికిన దినాల్లో, పోయిన తర్వాత చంపబడుతూనే వున్నాడని అనిపించింది. మన చారిత్రక స్మృహకు, దేశశ్రేయస్సు కోసం పాటుపడిన మనీషుల ఎడల మనం ప్రదర్శించే ఉపేక్షకు నరసయ్య వుదంతం సాక్ష్యంగా నిలుస్తుంది. పురుషోత్తం ఈ పుస్తకం రాసి, వ్యయ ప్రయాసలకోర్చి ప్రచురించి, తన పద్ద ఒక జాతి మరపు దొంతరలలో నిక్షిప్తమైన వారిని సజీవంగా నిలబెట్టగల పరిశోధనా మృత సంజీవని విద్య వుందని రుజువు చేసుకొన్నాడు.

రచయిత పుస్తకం చివర నరసయ్య జీవితంలో ప్రధానమైన ఘట్టాలను తెలిపే తారీకులు సమగ్రంగా చేర్చాడు. ఈ రచన ద్వారా నరసయ్య అసామాన్యుడైన మహా పత్రికా రచయిత అని నిరూపించాడు. నరసయ్య దినచర్యల నుంచి, పీపుల్స్‌ఫ్రెండ్ నుంచి, ఇతర ఆకారాల నుంచి అనేక ఉద్ధరణలను, లేఖలను, వాటి ఫొటోస్టాట్ కాపీలను అనుబంధంలో చేర్చి, నరసయ్య జీవితంలో ఎదురైన ఇబ్బందులను, విపులంగా, వివరణాత్మకంగా పురుషోత్తం మనకు వివరించాడు. "పీపుల్స్‌ఫ్రెండ్" అధ్యాయంలో మద్రాసు నగరంలో 1785 నుంచి 1881లో పీపుల్స్‌ఫ్రెండ్ ప్రారంభించే వరకు వెలసిన ఇంగ్లీషు పత్రికల చారిత్రక సమీక్ష మెచ్చుకోదగినది.

1865లో మద్రాసు నగరంలో బాలికల వివాహయోగ్య వయస్సు మీద తలఎత్తిన వివాదాన్ని 'నరసయ్య లెటర్స్ ఆన్ హిందూ మేరీజెస్' పుస్తకంలో వివరంగా చర్చించాడు. మత గ్రంథాల ప్రామాణ్యాన్ని ఆయన తిరస్కరిస్తూ, హిందూ సమాజం నాగరిక ప్రపంచంతో పాటుగా సంస్కరణను ఆమోదించి ముందుకు సాగాలని వాదించాడు. మనుషిల్లా వాడైన చదలవాడ అనంతరామశాస్త్రి వివాహ్యకన్యాస్వరూప నిరూపణమే రచించి, రజస్వలా నంతర వివాహాలను సమర్థించాడు. అనంతరామశాస్త్రి గ్రంథాన్ని ఒంగోలు వెంకటరంగయ్య గారు సంగ్రహంగా తెలుగులోకి అనువదించాడు. అనంతరామశాస్త్రి 1840లో జన్మించినట్లు వఝుల సుబ్రహ్మణ్యం గారు స్పష్టంగా "విక్రమ సింహపురి విద్వత్పవరులు" గ్రంథంలో పేర్కొని వున్నారు.

వెంకటగిరి సంస్థానంలో జరిగిన ఒక పండితవాదంలో ఆస్థాన పండితుడు తర్కభూషణం వేంకటాచార్యులను

తరువ 14వ పేజీలో

పుస్తక సమీక్ష

"ఇంగ్లీషు జర్నలిజంలో తొలి తెలుగు వెలుగు - దంపూరు నరసయ్య"

రచన
డాక్టర్ కాళిదాసు పురుషోత్తం

విశ్లేషణ
డా॥ సి.వి.రామచంద్రరావు

ప్రాప్తి స్థానం
మజిబుక్‌స్టాల్, నెల్లూరు.
వెల:రూ.120/-

రాగాలొలికించే చిట్టిచేతులు

టీవీలో వస్తున్న వేణుగాన కార్యక్రమం ఆ చిన్నవాడ్ని ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని చూసి తాను కూడా అతనిలాగే ఏదైనా వాయిద్య పరికరం వాయించడంలో పట్టు సాధించి గొప్ప పేరు, ప్రఖ్యాతులు గడించాలని అనుకొన్నాడు. ఆ పిల్లవాడే కొమ్మి సాయిశివసాత్విక్. టీవీలో వేణుగానం చేసిన దారా సురేష్ వద్ద శిష్యరికం చేసి కీబోర్డు వాయించడంలో తనకుతానే వాడు. సాత్విక్‌లోని ప్రతిభను గుర్తించిన అతని తల్లితండ్రులు స్వరాంజలి ఆర్కెస్ట్రా నిర్వాహకుడు దారా సురేష్ వద్ద కీబోర్డు నేర్పించారు. కొద్దికాలంలోనే కీబోర్డుపై పట్టు సాధించిన సాత్విక్ ఎంత పెద్ద సంగీత కార్యక్రమానికైనా కీబోర్డు వాయిస్తూ అందరినీ అబ్బుర పరుస్తున్నాడు. ముప్పయ్ పైగా సంగీత కార్యక్రమాల్లో పాల్గొన్న సాయి శివ సాత్విక్ పలువురి ప్రముఖుల నుంచి వాడైన సాత్విక్‌లో దాగి వున్న ప్రతిభకు బాలసుబ్రహ్మణ్యమే అబ్బురపడ్డారంటే ఇతనెంతటి కీబోర్డు ప్లేయరో అర్థం చేసుకోవచ్చు. కీబోర్డుతో పాటు డ్యాన్సర్‌గాను రాణిస్తున్నాడు. నటరాజ సంగీత నాట్యకళాశాలలో కిశోర్‌నాయుడు వద్ద

బాల ప్రతిభ

నృత్య శిక్షణ పొందుతున్న సాత్విక్ జానపద, సినీ, శాస్త్రీయ నృత్యాల్లోనూ అద్వితీయమైన ప్రతిభ పాటవాలు చూపి జిల్లా కలెక్టర్ రవిచంద్ర చేతుల మీదుగా బహుమతులు అందుకొన్నాడు. సంగీత దర్శకులు ఇళయరాజ, మణిశర్మ సంగీతాన్ని ఎంతగానో ఇష్టపడే సాత్విక్ మణిశర్మలా గొప్ప సంగీత దర్శకుడు కావాలన్నదే తన లక్ష్యమని చెప్పాడు. చదువులో కూడా రాణిస్తున్న ఈ చిన్నారి ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇంజినీరింగ్ విద్య అభ్యసించాలన్నదే తన అభిమతమంటున్నాడు. సాత్విక్ తల్లి విజయలక్ష్మి హిందీ టీచర్, తండ్రి వెంకటేశ్వరరావు వ్యాపారి. పాఠశాల కరస్పాండెంట్ నిరంజన్‌బాబు, గురువులు సురేష్, కిశోర్‌ల ప్రోత్సాహంతోనే కీబోర్డు, డ్యాన్స్‌ల్లో మంచి ప్రతిభ కనపరుస్తున్నట్లు చెప్పాడు.



సాత్విక్‌ను సన్మానిస్తున్న సినీ నటుడు బాలాజీ, మాజీ ఎమ్మెల్యే మూర్తి, అమరావతి కృష్ణారెడ్డి, డాక్టర్ సుధాకర్, మురళి తదితరులున్నారు.

పాటని నిరూపించుకొంటున్నాడు సాత్విక్. నెల్లూరు హర్షిణి ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న ఈ చిన్నారి చిన్ననాటి నుంచి పాటలన్నా, డ్యాన్సన్నా మక్కువ చూపి ప్రశంసలు అందుకొన్నాడు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జరిగిన పాట కచ్చేరిలో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నుంచి అభినందనలు అందుకోవడం జరిగింది. చిన్న

వ్యవసాయం

రెండవ పంటకు అనువైన వరి రకాలు

జిల్లాలో ఏప్రిల్ చివరి వారం నుంచి సాగయ్యే రెండవ పంటకు ఎన్ఎల్ఆర్ 30491 (భరణి, సన్నాలు), ఎన్ఎల్ఆర్ 34242 (లావులు), ఎంటియు 1010 (కాటన్ దొర సన్నాలు) అనువైనవంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు. పైన పేర్కొన్న వరిరకాల పంటకాల పరిమితి 120-125 రోజులు.

నారుమడి తయారీ - యాజమాన్యం

అధిక దిగుబడులు పొందాలంటే మంచి దృఢమైన, ఆరోగ్యవంతమైన నారు వాడాలి. నారుమళ్లను 4-5 సార్లు బాగా దున్ని కలుపు చేరకుండా బురద దుక్కి చేయాలి. నీరు పెట్టడం, తీయడానికి వీలుగా కాలువలను ముందుగా ఏర్పాటు చేసుకోవాలి.

స్వచ్ఛమైన నాణ్యత కలిగిన విత్తనాలను రైతులు వారి పొలాల నుంచి తయారు చేసుకోవచ్చు. లేదా గుర్తింపు పొందిన సంస్థల నుంచి కొనుగోలు చేసుకోవచ్చు. ప్రతి ఐదు సెంట్ల నారుమడికి ఒక టన్ను కుళ్లిన పశువుల ఎరువును వాడాలి. ఈ ఎరువులతో పాటు రెండు కిలోల నత్రజని (4.4 కిలోల యూరియా), కిలో భాస్వరం (6.5 కిలోల సూపర్‌ఫాస్ఫేట్), కిలో పొటాష్ (1.7 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్)ల నిచ్చే రసాయనిక ఎరువులను ఉపయోగించాలి.

ప్రతి సెంటు నారుమడికి ఐదు కిలోల విత్తనాన్ని వాడితే నారు దృఢంగా, ఆరోగ్యవంతంగా పెరుగుతుంది. తక్కువ విస్తీర్ణం వాడితే నారు పలచనై తీసేటప్పుడు వ్రేళ్లు తెగిపోయినాటిన తర్వాత పైరు ఎదుగుదల ఆలస్యమవుతుంది.

ఎకరా పొలానికి 25-30 కిలోల విత్తనం అవసరం. విత్తనాన్ని "కార్బండైజమ్"ను వుపయోగించి శుద్ధి చేసుకోవాలి.

విత్తనాన్ని 24 గంటలు నానబెట్టిన తర్వాత మొలకెత్తిన విత్తనాన్ని ఒక సెం.మీ. లోతు నీరు వుంచిన పొలంలో చల్లాలి. చల్లిన తర్వాత నారుమడి నుంచి నీటిని తీసివేసి నారు 2-3 ఆకులు తొడిగే వరకు ఆరబెట్టాలి. మొనలు 4-5 ఆకులు వుండే సమయంలో 25-30 రోజులకు పొలంలో నాటాలి. నారుమడిలో సస్యరక్షణ అవసరం. విత్తిన 10-17వ రోజు సస్యరక్షణ

తరువ 14వ పేజీలో

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06

తెలంగాణా దొరగారి ఆట కట్టు!

పదవి వద్దన్న పిజెఆర్

కాంగ్రెస్ అధిష్టానం చొరవతో మంత్రివర్గ విస్తరణకు ముందే అసమ్మతి నేత పి.జనార్దనరెడ్డి వద్దకు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాయబారం పంపినట్లు విశ్వసనీయ కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. "మంత్రి పదవి ఇస్తాం... మాట్లాడకుండా వుంటావా" అని అడిగారట. అందుకు పిజెఆర్ తిరస్కరించినట్లు భోగట్టా. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దిగ్విజయ్‌సింగ్ పదేపదే చెప్పడంతో ఈ రాయబారం పంపడానికి వైఎస్ సమ్మతించాడని చెబుతున్నారు. రాష్ట్రానికి చెందిన ఒక ముఖ్యనాయకుడిని పిజెఆర్ ఇంటికి పంపించారు. అలా వెళ్లిన రాయబారి ఎవ్వరో చెప్పడానికి మాత్రం వైఎస్ సన్నిహితులు తిరస్కరిస్తున్నారు. అతి కొద్దిమందికి మాత్రమే తెలిసిన ఈ విషయం బయటకు పొక్కడం మంచిది కాదన్నది వారి వుద్దేశం. తెలంగాణకు సంబంధించిన వివిధ సమస్యలపై మూడేళ్లుగా మాట్లాడుతూ ఇప్పుడు మంత్రి పదవి చేపట్టాక ఒక్కసారిగా నోరు మూసుకుని వుండటం ఎలా సాధ్యం అని కూడా పిజెఆర్ రాయబారి వద్ద వాపోయాడట. ముఖ్యంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వ్యవహారం, హైదరాబాద్‌కు కృష్ణా జలాల తరలింపు మూడో దశ పథకం అమలు వంటి కీలక అంశాల్ని ఎలా విస్మరించగలమని కూడా పిజెఆర్ తన వద్దకు వచ్చిన రాయబారిని ప్రశ్నించాడు. తనకు సన్నిహితుడైన మర్రి శశిధర్‌రెడ్డితో కూడా ఈ విషయాన్ని పిజెఆర్ చర్చించాడు. మంత్రివర్గంలో వుంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడలేం. వైఎస్ విధానాలు తెలంగాణకు నష్టం కలిగిస్తున్న విషయాన్ని విస్మరించలేం. ఈ పరిస్థితుల్లో మంత్రి పదవి చేపట్టక పోవడమే మంచిదన్న నిర్ణయానికి పిజెఆర్ వచ్చినట్లు భావిస్తున్నారు. ఇదే విషయమై మరికొందరు సీనియర్లు కూడా మంత్రిపదవి స్వీకరించవద్దని పిజెఆర్‌కు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది. విస్తరణ తర్వాత పదవులు దక్కని వారంతా ఏకమవుతారని భావించిన పెద్దలు పిజెఆర్‌కు ఇలాంటి సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది. కానీ వారనుకున్నట్లు జరగలేదు. అసమ్మతిపై కాంగ్రెస్ అధిష్టానం కఠినంగా వ్యవహరించడమే ఇందుకు కారణం. ఇంతకీ మంత్రి పదవి స్వీకరిస్తే ప్రతిష్ట దెబ్బతింటుందని పిజెఆర్ భావించాడు. నిజానికి మూడేళ్ల పాటు పిజెఆర్‌కు వైఎస్‌కు మధ్య దూరం బాగా పెరిగింది. ఈ అగాధం పూడ్చడానికి ఇంతకాలంగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. తీరా ఇప్పుడు పదవి ఇస్తామనే సరికి పిజెఆర్‌కు అహం అడ్డుపడింది.

సాధన ఒక సుదూర స్వప్నంగా మారిపోయింది. ఇక్కడ చూస్తే దొంగ పాస్‌పోర్టులతో మనుషుల్ని అక్రమంగా విదేశాలకు తరలిస్తున్న కుంభకోణం కెసిఆర్ నుంచి సస్పెండ్ చేశాడు. కానీ, పార్టీ ఎమ్మెల్యేలు కాసిపేట లింగయ్య, సాయం బాపూరావులపై హైదరాబాద్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. లింగయ్య మాత్రం పోలీసులకు లొంగిపోయాడు. బాపూరావు ఇంకా తప్పించుకునే తిరుగుతున్నాడు.

ఈసారి కెసిఆర్‌ను కాంగ్రెస్ పార్టీ కూడా రక్షించే పరిస్థితి కనిపించడం లేదు.. రాజకీయాల్లో విశ్వసనీయత చాలా అవసరం. అది పూర్తిగా పోగొట్టుకున్నాడు కెసిఆర్. అందుకే నలుగురు ఎంపీలున్న తెరాసను కాంగ్రెస్ పార్టీ అస్సలు గౌరవించడం లేదు. తనకు మళ్లీ యుపిఎలోకి రమ్మంటూ సంకేతాలు అందుతున్నాయని కెసిఆర్ కొత్త నాటకానికి తెరఎత్తినా దిగ్విజయ్ సింగ్ ఆ తెర దించేశాడు. ఇదంతా చూస్తుంటే పాస్‌పోర్టుల కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కెసిఆర్ ఆడిన నాటకంగా కనిపిస్తున్నది. చివరకు అది కూడా బెడిసి కొట్టింది.

దిగ్విజయ్‌సింగ్ అంతటితో కెసిఆర్‌ను వదల్లేదు. పాస్‌పోర్టుల కుంభకోణంతో పరువు పోయిన కెసిఆర్‌ను మరింత చులకన చేసే వ్యాఖ్యలు చేశాడు. "అసలు తెరాసలో ఏం మిగిలింది. మనుషుల అక్రమ తరలింపు మినహా ఆ పార్టీలో ఇంకేముంది?" అని దిగ్విజయ్, కెసిఆర్‌ను మరీ కించపరిచే విధంగా మాట్లాడాడు. అయినా కెసిఆర్ దొరగారికి ఆగ్రహం రాలేదు. ఎలా వస్తుంది? పాస్‌పోర్టుల కుంభకోణంలో ఒక్కొక్కటిగా తేలుతున్న నిజాలు దొరగారి కుదేలు చేసినట్లున్నాయి.

రషీద్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెరాస నేతల గుట్టంతా రట్టవుతున్నది. అనేక మంది తెరాస ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇందులో ఇరుక్కున్నట్లు తేలుతున్నది. డబ్బు కోసం కక్కుర్తి పడి తెరాస ఎంపీలు, ఎమ్మెల్యేలు భార్యల్ని, పిల్లల్ని కూడా మార్చిన వైనం విస్తుగొలుపుతున్నది. తెరాస అసమ్మతి ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య నిర్వాకం చూడండి. ఒక గుజరాత్ మహిళను తన భార్యగా చూపి, ఆమెకు పాస్‌పోర్టు ఇప్పించాడు. ఇప్పుడు జైలులో ఉక్కపోస్తోంది,- దోమలు కుడుతున్నాయని గొడవ చేస్తున్నాడట. మరొక ఎమ్మెల్యే సాయం బాపూరావు హంతకుడు తప్పించుకు తిరిగినట్లు పోలీసులకు చిక్కకుండా దాక్కున్నాడు. బాపూరావు తన భార్యను, ఇద్దరు కొడుకులు, కుమార్తె పేరు మీద దొంగ పాస్‌పోర్టులు సృష్టించి ఏకంగా ఒక గుజరాతీ కుటుంబాన్ని విదేశాలకు తరలించే నేరానికి పాల్పడ్డాడు. వాళ్లేకాదు ట్రావెల్ ఏజెంట్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో ఇంకా చాలామంది తెరాస నేతల పేర్లున్నాయి. ఆరి సరీంద్ర గాకీ ఇరుక్కున్నారు. సరీంద్రకు 11 లక్షల రూపాయలు ముట్టజెప్పానని రషీద్ ఒప్పుకున్నాడు. తెరాస ఎమ్మెల్సీలు డి.రవీంద్రనాయక్, టి.మధుసూదన్‌రెడ్డి పేర్లు కూడా బైటపడ్డాయి. వాళ్ల మాత్రం తమకేమీ తెలియదని నమ్మబలుకుతున్నారు. తమ పాస్‌పోర్టులు నరేంద్ర ఆర్కిల్ల పాటు తన వద్ద



వుంచుకుని అక్రమాలకు పాల్పడ్డాడని ఆ ఇద్దరు ఎమ్మెల్సీలు చెబుతున్నారు. అంతేగాదు నరేంద్ర, కెసిఆర్ వద్ద పనిచేసే వారి ప్రయివేటు సెక్రటరీల పేర్లు కూడా ఇందులో బైట పడ్డాయి.

దొంగ పాస్‌పోర్టుల కుంభకోణం సంగతి అలా వుంచుదాం. నరేంద్ర

కొరవ 14వ పేజీలో





Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.